www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

గురువారం | 24-4-2025 | Visakhapatnam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విశాఖపట్నం

చంద్రమౌళికి ఘన నివాళి

కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాంలో మంగళవారం పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన విశాఖ వాసి జేఎస్ చంద్రమౌళి భౌతికకాయం బుధవారం రాత్రి నగరానికి చేరుకుంది. సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చి చంద్రమౌళికి నివాళులు అర్పించారు.

-వార్త 4వ పేజీలో



చంద్రమౌళి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు

టెన్త్‌లో 88.44% పాస్

సత్తా చాటిన జిల్లా విద్యార్థులు



599 మార్కులు సాధించిన అనీషాను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్. పక్కన తల్లిదండ్రులు

- 91.03 శాతం ఉత్తీర్ణతతో బాలికలదే పైచేయి
- పరీక్ష రాసిన విద్యార్థులు : 20,684
- ఉత్తీర్ణులు: 18,293
- 599 మార్కులతో జిల్లా టాపర్‌గా ఎలమంచిలికి చెందిన ఎం.అనీషా
- 598 మార్కులతో రెండో స్థానంలో పేటబయ్యవరానికి చెందిన ఎడ్ల పూజిత
- ప్రభుత్వ పాఠశాలల్లో 595 మార్కులతో పెదముషిడివాడకు చెందిన అర్సి వెంకట జయ టాపర్
- 21 ప్రభుత్వ విద్యా సంస్థల్లో శత శాతం ఉత్తీర్ణత

అనకాపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): **పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో జిల్లాలో 88.44 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచింది. బాలురకంటే బాలికలు పైచేయిసాధించారు. జిల్లా వ్యాప్తంగా 20,684 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 18,293 మంది ఉత్తీర్ణుల య్యారు. 10,393 మంది బాలురకుగాను 8,925 (85.88 శాతం) మంది, 10,291 మంది బాలికలు పరీక్షలు రాయగా, 9,368 మంది (91.03 శాతం) ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాది కూడా ఉత్తీర్ణతలో రాష్ట్రస్థాయిలో అనకాపల్లి జిల్లా ఐదో స్థానంలో నిలిచింది.**

అదరగొట్టిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు సత్తాచాటారు. పరవాడ మండలం పెదముషిడివాడ జడ్పీ పాఠశాలకు చెందిన అర్సి వెంకట జయ 595/600 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. అచ్యుతాపురంలోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) కు విద్యార్థిని కోసూరు మౌనిక 593/600 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. ఇంకా పరవాడ మండలం పెదముషిడివాడ జడ్పీ పాఠశాలకు చెందిన పల్లా అనుష్క 592/600, ఇదే మండలం తాణాంలోని ఎంజేపీఏపీ బీసీ సంక్షేమ పాఠశాల విద్యార్థిని వాసిరెడ్డి వెంకట లక్ష్మి 592/600, చోడవరం జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆత్రేయపురపు వీఎస్ఎస్ రామగాయత్రి 590/600, దేవరాపల్లి మండలం వేచలం జడ్పీ హైస్కూల్‌కు చెందిన గుంపాన ఉదయ్‌కుమార్ 590/600, కశింకోట మండలం ఏఎస్ పేట జడ్పీ హైస్కూల్‌కు చెందిన మలసాల శరణ్యశ్రీలక్ష్మి 590/600, చీడికాడ మండలం కోనాంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన నుంచి నాబి తనూశ్రీ 590/600 మార్కులు సాధించారు. మరో 15 మంది విద్యార్థులు 585కుపైబడి మార్కులు సాధించారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాపర్లు



అర్సి వెంకట జయ (595/600)



కె.మౌనిక (593/600)



పల్లా అనుష్క (592/600)



వాసిరెడ్డి వెంకటలక్ష్మి (592/600)



ఎడ్ల మోనీష (597/600)



డి.తేజస్విని (596/100)



పోతల కేశవిప్రియ (595/100)



మోపాడ కుందన సాయికృష్ణ (595/100)

ప్రైవేటు విద్యా సంస్థల్లో టాపర్లు



యడ్ల పూజిత (598/600)

వివిధ యాజమాన్యాల పాఠశాలల వారీగా...

జిల్లా పరిషత్ పాఠశాలల నుంచి 11,536 మంది పరీక్షలకు హాజరు కాగా 9,605 మంది (83 శాతం) ఉత్తీర్ణుల య్యారు. సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల నుంచి 601 మంది పరీక్షలకు హాజరుకాగా 535 మంది (89 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ నుంచి 153 మంది పరీక్షలకు హాజరు కాగా 151 మంది (99 శాతం), ఏపీ మోడల్ స్కూల్స్ నుంచి 429 మంది పరీక్షలు రాయగా, 412 మంది (96 శాతం) ఉత్తీర్ణులయ్యారు. మునిసిపల్ స్కూల్స్ నుంచి 544 మంది పరీక్షలకు హాజరు కాగా 422 మంది (81 శాతం), కేజీబీవీల నుంచి 740 మందికిగాను 708 మంది (96 శాతం), ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 608 మంది పరీక్షలు రాయగా 499 మంది (82 శాతం), బీసీ వెల్ఫేర్ స్కూల్స్ నుంచి 255 మందికిగాను 253 మంది (99 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఎయిడెడ్ స్కూల్స్ నుంచి 168 మంది పరీక్షలకు హాజరుకాగా 138 మంది (82 శాతం), వివిధ ప్రైవేటు పాఠశాలల నుంచి 5,534 మంది పరీక్షలు రాయగా 5,392 మంది (97 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

21 పాఠశాలల్లో శత శాతం ఉత్తీర్ణత

జిల్లాలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కశింకోట మండలం తేగాడలోని ఏపీ మోడల్ స్కూల్ నుంచి 76 మంది, కోనాంలోని ఏపీ సోషల్ వెల్ఫేర్ స్కూల్ నుంచి 78 మంది, కేజీబీవీ చోడవరం నుంచి 38 మంది, కేజీబీవీ కొరుప్రోలు నుంచి 38 మంది, కేజీబీవీ చీడికాడ నుంచి 40 మంది, కేజీబీవీ కోటవురట్ల నుంచి 30 మంది, కేజీబీవీ మాకవరపాలెం నుంచి 40 మంది, కేజీబీవీ రాంబిల్లి నుంచి 32 మంది, కేజీబీవీ వి.మాడుగుల నుంచి 38 మంది, కేజీబీవీ రోలుగుంట నుంచి 31 మంది పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారు. ఇక కోటవురట్ల జడ్పీ హైస్కూల్ నుంచి 86 మంది, మేడిచర్ల జడ్పీ హైస్కూల్ నుంచి ఏడుగురు, ముద్దుర్తి జడ్పీ హైస్కూల్ నుంచి 22 మంది, ఎస్.రాయవరం జడ్పీ బాలికల హైస్కూల్ నుంచి ముగ్గురు, లింగరాజుపాలెం జడ్పీ హైస్కూల్ నుంచి 22 మంది, పినమడక జడ్పీ ... మిగతా 4వ పేజీలో

రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం

అనకాపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాకు రాష్ట్రస్థాయిలో సముచిత స్థానం దక్కింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన పబ్లిక్ పరీక్షలకు 20,684 మంది విద్యార్థులు హాజరు కాగా 18,293 మంది (88.44 శాతం) ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 5వ స్థానం దక్కింది. 2022-23లో జిల్లా నుంచి 22,151 మంది పరీక్షలకు హాజరు కాగా 17,221 మంది (77.74 శాతం) ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో 12వ స్థానంలో నిలిచింది. 2023-24లో జిల్లా నుంచి 21,169 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 18,848 మంది (89.04 శాతం) ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో 5వ స్థానంలో నిలిచారు.

సమష్టి కష్టానికి దక్కిన ప్రతిఫలం



జిల్లా/ మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతోపాటు పదో తరగతి విద్యార్థులు పడిన కష్టానికి ఈ ఫలితాలే నిదర్శనం. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ముందస్తు ప్రణాళికతో అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉమ్మడి కృషి జరిగింది. ప్రభుత్వం విడుదల చేసిన మోడల్ ప్రశ్న పత్రాలు, పాఠశాలల్లో ప్రాక్టీస్ టెస్ట్‌ల వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. గత ఏడాది రాష్ట్ర స్థాయిలో 5వ స్థానంలో నిలిచిన జిల్లా మళ్లీ అదే స్థానాన్ని నిలబెట్టుకుంది.

- గిడ్డి అప్పారావునాయుడు, డీఈఓ

విశాఖలో ఈఎస్ఐ మెడికల్ కళాశాల

తొమ్మిదేళ్ల క్రితం ప్రతిపాదన

- అప్పట్లో కార్యరూపం దాల్చని వైనం
- తాజాగా మరోమారు కేంద్రం ప్రకటన
- పారిశ్రామిక వర్గాల్లో హర్షాతిరేకం
- షీలానగర్‌లో నిర్మిస్తున్న ఆస్పత్రి వద్ద భూమి కేటాయిస్తే వెసులుబాటుగా ఉంటుందనే అభిప్రాయం



షీలానగర్‌లో నిర్మితమవుతున్న ఈఎస్ఐ ఆస్పత్రి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) విశాఖపట్నం రాష్ట్ర ఆర్థిక రాజధానిగానే కాకుండా పారిశ్రామిక రాజధానిగా కూడా వర్ధిల్లుతోంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పెద్ద సంఖ్యలో భారీ పరిశ్రమలు ఉన్నాయి. ఇంకా హైడ్రోజన్ హబ్, ఆర్సెలర్ స్టీల్‌ప్లాంటు, బల్క్ డ్రగ్ పార్క్ వంటివి ఏర్పాటు కాబోతున్నాయి. పరిశ్రమల్లో పనిచేస్తున్న వారి సంఖ్య సుమారుగా ఐదు లక్షలు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరగనుంది. వారికి ఉపయోగపడేలా విశాఖపట్నంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) మంగళవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం పది మెడికల్ కాలేజీలు పెడతామని అందులో విశాఖపట్నం కూడా ఉందని వెల్లడించింది. ఈ ప్రకటనతో ఉత్తరాంధ్ర పారిశ్రామికవేత్తలతో పాటు కార్మికులు కూడా హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) ద్వారా ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత విశాఖలో కొత్త ఈఎస్ఐసీ ఆస్పత్రి నిర్మాణానికి రూ.384 కోట్లు మంజూరుచేసింది. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న సమయంలో నాటి కేంద్ర కార్మిక శాఖా మంత్రి బండారు దత్తాత్రేయ, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి 2016 ఏప్రిల్ 11న షీలానగర్‌లో ఈ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పుడే మరో ఐదు ఎకరాలు కేటాయిస్తే మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటుచేస్తామని దత్తాత్రేయ ప్రకటించారు. కానీ ఎందుకనో మెడికల్ కాలేజీ ప్రతిపాదన పక్కన పడింది. భూ వివాదం వల్ల ఆస్పత్రి పనులు కూడా ప్రారంభం కాలేదు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కూడా ఈఎస్ఐసీ ఆస్పత్రి నిర్మాణంపై పెద్దగా దృష్టి పెట్టలేదు. అడిగినంత ... మిగతా 4వ పేజీలో

40 శాతం సీట్లు కార్మికుల పిల్లలకే

ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ ఏర్పాటైతే అందులో 40 శాతం సీట్లు వివిధ పరిశ్రమల్లో పనిచేస్తూ ఈఎస్ఐసీ సేవలు అందుకునే కార్మికుల పిల్లలకు లభిస్తాయి. చాలా తక్కువ ఫీజుతో ఎంబీబీఎస్ చదివే అవకాశం దక్కుతుంది. అది పూర్తిచేసిన వెంటనే వారికి ఈఎస్ఐసీ ఆస్పత్రుల్లోనే ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఇటు ఉద్యోగం చేస్తూ అటు పీజీ చదువుకునే వెసులుబాటు కల్పిస్తారు. ఈఎస్ఐసీ వద్ద వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నాయి. వాటిని కేవలం వైద్య సేవలకు ఉపయోగించాలనే నిబంధన ఉండడంతో నాణ్యమైన వైద్య విద్య, వైద్య సేవలపై దృష్టిపెడుతోంది. మెడికల్ కాలేజీకి సుమారు 15 ఎకరాల వరకు భూమి అవసరం అవుతుంది.

ఇందిరా మార్కెట్‌లో బినామీలు

దుకాణాల కేటాయింపుల్లో అవకతవకలు

- రద్దు చేయాలని 2017లోనే లోకాయుక్త ఆదేశాలు
- ఇంతవరకు అమలు చేయని అధికారులు
- నామమాత్రపు అద్దెతో ప్రభుత్వ ఆదాయానికి గండి



ఇందిరా మార్కెట్‌లో దుకాణాలు

నర్సీపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): **స్థానిక ఇందిరా మార్కెట్ బినామీలకు అడ్డాగా మారింది. ఏళ్ల తరబడి నామమాత్రపు అద్దె చెల్లిస్తూ తిష్ట వేసుకొని ఉండిపోయారు. దుకాణాలు అద్దెకు తీసుకున్న వారిలో కొంత మంది గుడ్ విల్‌కి అమ్మేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. దుకాణాల కేటాయింపులు రద్దు చేయాలని ఎనిమిదేళ్ల క్రితం లోకాయుక్త ఇచ్చి ఆదేశాలను ఇంతవరకు అమలు చేయలేదు. అధికారుల తీరువల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నది.**

పట్టణం నడిబొడ్డున అబీద్ సెంటర్‌లో సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ఇందిరా మార్కెట్ ఉంది. ఇక్కడ 100కుపైగా పక్కా దుకాణాలు ఉన్నాయి. వీటిల్లో కొత్తవి 60, పాతవి 40 వరకు వున్నాయి. ఇవికాక రేకుల షెడ్లు, పాకలు, బడ్డీలు కలిపి మరో 40 షాపులు ఉన్నాయి. 2011లో నిబంధనలకు పాతరేసి వేలంపాట పెట్టకుండా కొత్తగా నిర్మించిన 60 షాపులను అస్మదీయులకు ఇచ్చేసుకున్నారు. దీనిపై సామాజిక కార్యకర్త కె.శివనారాయణరాజు లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. లోకాయుక్త విచారణ కమిటీ, మార్కెట్‌ని సందర్శించి విచారణ చేపట్టింది. దుకాణాల కేటాయింపుల్లో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమని లోకాయుక్తకు నివేదిక ఇచ్చింది. దీంతో అవకతవకలకు పాల్పడిన నాటి ఎంపీడీవో, ఎంపీపీలపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్త కోర్టు 2013లో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివనారాయణరాజు మరోసారి లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీంతో దుకాణాల కేటాయింపులు రద్దు చేయాలని 2017లో లోకాయుక్త ఆదేశాలు జారీ చేసింది. అంతేకాక ఆరు నెలల్లో దుకాణాల కేటాయింపులు రద్దు చేయకపోతే కోర్టు ధిక్కరణ కింద పరిగణిస్తామని హెచ్చరించింది. అయినా సరే మండల పరిషత్ అధికారులు లోకాయుక్త ఆదేశాలను ఎనిమిదేళ్లుగా అమలు చేయాలేదు.. దుకాణాల లీజుదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.


ప్రభుత్వ ఆదాయానికి గండి

బహిరంగ వేలంపాట నిర్వహించి దుకాణాలు కేటాయించకపోవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నది. సాయిబాబు గుడి రోడ్డులో ఉన్న ఐదు షాపులను రూ.5,100 చొప్పున అద్దెకి ఇచ్చారు. ఇక్కడ ప్రైవేటు షాపుల అద్దె రూ.10 వేలు వుంది. నూకాలమ్మ గుడి ఎదురుగా ఉన్న మూడు దుకాణాలను రూ.6,000 చొప్పున అద్దెకు ఇచ్చారు. వీటిపక్కను వున్న మరో ఆరు దుకాణాలను రూ.3 వేలకే అద్దెకు ఇచ్చారు. ఇక్కడ ప్రైవేటు దుకాణాలకు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు అద్దెలు ఉన్నాయి. మార్కెట్ లోపల దుకాణాలకు నామమాత్రంగా రూ.2,230 చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. బడ్డీలు, షెడ్లుకి రూ.200 నుంచి రూ.350 వరకు వసూలు చేస్తున్నారు. మొత్తం మీద ప్రతి నెలా రూ.7 లక్షల వరకు అద్దెల రూపేణే ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతున్నది. కాగా గతంలో దుకాణదారులు పొందిన వ్యక్తులు వ్యాపారం చేయకుండా వేరొకరికి అద్దెకు ఇచ్చుకున్నారు. కొంత మంది ఏకంగా గుడ్‌విల్‌కి అమ్మేసుకున్నట్టు తెలిసింది.

ట్రాలర్ ఢీకొని యువకుడి మృతి

- టెన్త్ విద్యార్థికి తీవ్రగాయాలు





సంఘటన స్థలంలో మృతిచెందిన వివేక్, తీవ్రంగా గాయపడిన లోహిత్ కుమార్ (ఇన్‌సెట్‌లో) ఈరిగల వివేక్ (ఫైల్ ఫొటో)

అచ్యుతాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లోని షైథాన్ కర్మాగారం ప్రధాన గేటు వద్ద ద్విచక్ర వాహనాన్ని ట్రాలర్ ఢీకొనడంతో ఒక యువకుడు మృతిచెందాడు. పదో తరగతి విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారు. ఇతని పరిస్థితి విషమంగానే వుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి.

మండలంలోని పూడిమడక ఎస్సీ కాలనీకి చెందిన సత్తాడ లోహిత్‌కుమార్ గత నెలలో పదో తరగతి పరీక్షలు రాశాడు. బుధవారం వెల్లడైన ఫలితాల్లో ఇతను 565 మార్కులు సాధించాడు. ఇదే కాలనీకి చెందిన ఈరిగల వివేక్ (19) డిప్లొమా పూర్తిచేసి ఇటీవల ఎంఎస్ఎంఈలో శిక్షణ పొందాడు. బెంగళూరులో ప్లేస్‌మెంట్ వచ్చింది. మే ఒకటో తేదీన ఉద్యోగంలో చేరాల్సి వుంది. స్నేహితులైన వీరు మధ్యాహ్నం భోజనాలు చేసిన తరువాత మూడు గంటల సమయంలో బైక్‌పై సెజ్‌లో కర్మాగారాలవైపు వెళుతున్నారు. షైథాన్ కర్మాగారం వద్ద ట్రాలర్ కుడివైపున ఆగి వుంది. లోహిత్ కుమార్, వివేక్ ట్రాలర్‌కు ఎడమవైపు నుంచి వెళుతుండగా, డ్రైవర్ గమనించకుండా ఎడమ వైపునకు మళ్లించాడు. దీంతో ట్రాలర్‌ను బైక్ బలంగా ఢీకొన్నది. ఇద్దరూ ట్రాలర్ కింద పడిపోయారు. వివేక్ అక్కడికక్కడే మృతిచెందగా లోహిత్ కుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం విశాఖ తరలించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న పూడిమడక ఎస్సీ కాలనీ వాసులు వచ్చి ఆందోళన చేపట్టారు. ట్రాలర్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఒకరు మృతిచెందగా మరొకరు మృత్యువుతో పోరాడుతున్నాడని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ నమ్మి గణేశ్ తెలిపారు.

ఉగ్రదాడిపై నిరసనల వెల్లువ

- మృతులకు మూడు మండలాల్లో కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే 'సుందరపు' నివాళి



అచ్యుతాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న సుందరపు, తదితరులు

ఎలమంచిలి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా బుధవారం పట్టణంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మునిసిపల్, మెప్మా అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా ఆందోళన చేపట్టారు. ప్రధాన రోడ్డు ప్రక్కన టెంట్ ఏర్పాటు చేసి ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతాల పేరుతో పర్యాటకులపై దాడిచేసి హతమార్చడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఇటువంటి దురాగతానికి పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రధాని మోదీ ఇటువంటి వారికితగిన రీతిలో సమాధానం చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిట్టా శ్రీను, గొర్లె నానాజీ, శ్రీరామదాసు, దిన్‌బాబు, కరణం రవి తదితరులంతా పాల్గొన్నారు.

రాంబిల్లి మండలం హరిపురంలో...

రాంబిల్లి : కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడిని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన హరిపురం జనసేన కార్యాలయంలో పలువురు కూటమి నేతలతో కలిసి పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసించారు. ఈ సందర్భంగా జనసేన కార్యాలయంలో పార్టీ జండాను సగం వరకు దించి సంతాపాన్ని తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం నియోజకవర్గం వ్యాప్తంగా మానవహారాలు నిర్వహించి ఉగ్రవాదుల దాడులను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, టీడీపీ, జనసేన రాంబిల్లి, అచ్యుతాపురం మండల శాఖల అధ్యక్షులు వి.దిన్‌బాబు, బైలపూడి శ్రీరామదాసు, పప్పల నూకన్నదొర, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో...

అచ్యుతాపుర : ఉగ్రవాదులది నీచమైన చర్యని ఎమ్మెల్యే విజయకుమార్ అన్నారు. జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇందుకు నిరసనగా బుధవారం రాత్రి అచ్యుతాపురంలో కొవొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులపై ఇలా దాడి చేయడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందరపు సతీష్, రాజాన సన్యాసినాయుడు, జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి శ్రీరామదాసు, దిన్‌బాబు, మోటూరు శ్రీవేణి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో మెరిసిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు



అనీషాను అభినందిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



పి. సౌగంధిక (589) బాలికోన్నత పాఠశాల ఎలమంచిలి

ఎలమంచిలి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తమ సత్తాచాటారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థినులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించగా, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా చక్కగానే రాణించారు. పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని వై.అనీషా 600/599 మార్కులతోనూ, ఏటికొప్పాకలోని సాధన స్కూలు విద్యార్థిని ఎడ్ల పూజిత 598 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు పొందింది. అదే విధంగా పట్టణంలోని భాష్యం స్కూల్ విద్యార్థి పి.అభిశ్రీహరి 594 మార్కులు సాధించాడు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కూడా కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మార్కులు సాధించి తమ సత్తాచాటారు. మండలం నుంచి ఈ ఏడాది 1,073 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 995 మంది ఉత్తీర్ణులయ్యారు. తులసీనగర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ సౌగంధిక 589, పులపర్తి జడ్పీహైస్కూల్ విద్యార్థిని బి.లక్ష్మి గంగోత్రి 584, ఏటికొప్పాక జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎస్.కావ్య 577, కొత్తపేట జడ్పీహైస్కూల్‌కు చెందిన ఎస్.స్వాతి 577 మార్కులు సాధించి తమ సత్తా చాటారు.



అనీషాకు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

అచ్యుతాపురం మండల ప్రభుత్వ పాఠశాలల్లో 87.67 శాతం



జె.భవ్యశ్రీ (587)

అచ్యుతాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి పరీక్షల్లో మండలంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో 87.65 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 233 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 197 మంది, 343 మంది విద్యార్థినులకు 308 మంది పాసయ్యారు. ఇందులో గురుకుల బాలికల పాఠశాలకు చెందిన కె.మౌనిక 593 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. మడుతూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించగా, దుప్పితూరులో అత్యల్పంగా 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకుల బాలికల పాఠశాలలో 75 మంది పరీక్షలు రాయగా, ఒకరు మాత్రమే ఫెయిల్ అయ్యారు. అచ్యుతాపురం ఉన్నత పాఠశాలలో 157 మందికి 136 మంది, కేజీబీవీలో 39 మందికి 37 మంది, మడుతూరు జడ్పీహెచ్‌లో 22 మంది రాయగా 18 మంది, కొండకర్లలో 48 మందికి36 మంది ఉత్తీర్ణులయ్యారు. పెదపాడులో 25 మందికి 21 మంది, ఖాజీపాలెంలో 33 మందికి 31 పూడిమడకలో 71 మందికి 62 మంది, ఎంజేపురంలో 47 మందికి 35 మంది, హరిపాలెంలో 37 మందికి 31 మంది, దోసూరులో 22మందికి 20 మంది, ఐవీఏ పాఠశాల దుప్పుతూరులో ఎనిమిది మంది పరీక్షలు రాయగా నలుగురు పాసయారు. వీరిని ఆయా పాఠశాలల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

భవానీ విద్యాని కేతన్, గాయత్రి పాఠశాలల్లో శతశాతం

అచ్యుతాపురం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి ఫలితాల్లో అచ్యుతాపురంలోని భవానీ విద్యానికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కె.యజ్ఞశ్రీ 594 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించింది. ఎల్.దరణి 592, ఆర్.ప్రసన్న 590 మార్కులు పొందారు. ఈ పాఠశాలలో 70 మంది బాలురు, 70 మంది బాలికలు పరీక్షలు రాయగా శతశాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే గాయత్రి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఆరుగురు బాలురు, నలుగురు బాలికలు పరీక్షలు రాయగా శతశాతం ఉత్తీర్ణులయ్యారు. ఇందులో పి.మధులత 558, కె.ధనుంజయ 553, ఎల్.దీపిక 550 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్‌లు కూండ్రపు సంతోష్ కుమార్, ధర్మిరెడ్డి నాయుడుబాబుతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



భవానీ విద్యానికేతన్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

మునగపాక మండలంలో...



మునగపాక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన లక్ష్మీగణేశ్‌ను అభినందిస్తున్న ఎంఈవోలు

మునగపాక : పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలలు అద్భుత ఫలితాలు సాధించాయని ఎంఈవోలు వేణుగోపాలరావు, శివనాయుడులు తెలిపారు. మండలంలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా, మోడల్ స్కూల్‌కు చెందిన మొత్తం 482 మంది పరీక్షలు రాయగా వారిలో 391 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. కస్తూర్బాపాఠశాలలో 31 మందికి 30 మంది, గణపర్తిలో 66కు 55, మునగపాకలో 77కు 61, తోటాడలో 98కు 71, తిమ్మరాజుపేటలో 26కు 22, నాగులాపల్లిలో 65కు 51, వాడ్రాపల్లిలో 31కు 23, మోడల్ స్కూల్‌లో 88కు 78 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆడారి లక్ష్మీ గణేశ్ 586 మార్కులు పొందిటనట్టు ఎంఈవోలు తలిపారు. లక్ష్మీగణేశ్‌ను ఎంఈవోలు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సత్కరించారు.

రాంబిల్లి మండలంలో 94.78 శాతం ఉతీర్ణత



ఎ.జశ్వంత్ 587 మార్కులు సాధించడంతో అభినందిస్తున్న దిన్‌బాబు తదితరులు

రాంబిల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 94.78 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో ఎం.సూర్యారావు తెలిపారు. మొత్తం పద్నాలుగు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 556 మంది విద్యార్థులకు పరీక్షలకు హాజరుకాగా, 527 మంది పాసయ్యారు. పంచదార్ల హైస్కూల్‌కు చెందిన ఎ.జశ్వంత్ 587 మార్కులు సాధించాడు. హరిపురం లోటస్ స్కూల్‌కు చెం దిన లాలం తేజశ్రీ 586 మార్కులు, లోటస్ స్కూల్‌కు చెందిన పంచదార్ల జాహ్నవి 584 మార్కులు పొందారు. ఈ సందర్భంగా వీరిని ఎంఈవోతో పాటు హెచ్‌ఎంలు అభినందించారు. ఇదిలా వుంటే, పంచదార్ల హైస్కూల్‌కు చెందిన ఎ.జశ్వంత్ 587 మార్కులతో మండల టాపర్‌గా నిలవడంతో అతనిని ఎంఈవోలు సూర్యారావు, సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు దిన్‌బాబు తదితరులు అభినందించారు.

ఘనంగా వినాయక ఆలయ వార్షికోత్సవం



రాంబిల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పంచదార్ల గ్రామంలోని ఫణిగిరిపై ఉన్న వినాయక దేవాలయం పదిహేనవ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. భగవత్ భక్తి ప్రచార ట్రస్టు కార్యదర్శి భాగవతులు శ్రీరామూర్తి ఆధ్వర్యంలో సిద్ధిబుద్ధి సమేత ద్విముఖ కల్యాణ వినాయక స్వామివారి కల్యాణాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయకుమార్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, టీడీపీ మండల అధ్యక్షుడు వి.దిన్‌బాబు, జనసేన అచ్యుతాపురం మండల శాఖ అధ్యక్షుడు బైలపూడి శ్రీరామదాసు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

ఎలమంచిలి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ములకలాపల్లిలో గల మైహోమ్ సిమెంటు పరిశ్రమకు చెందిన శ్రీనగర్ కాలనీలో వేంటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం 108 కలశాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం చక్రస్నానాన్ని నేత్రపర్వంగా జరిపారు. చినజీయర్‌స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న స్వామివారి కల్యాణ మహోత్సవంలో మైహోమ్ గ్రూప్ అధినేత డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు, కుమారి దంపతులు, వైస్ చైర్మన్ వినోద్‌బాబు పాల్గొన్నట్టు పరిశ్రమ సీనియర్ జనరల్ మేనేజర్ బి.రామస్వామి తెలిపారు.



108 కలశాలతో స్వామివారికి అభిషేకం

ఎలమంచిలి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

ఎలమంచిలి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను బుధవారం జరిగాయి. అధ్యక్షుడిగా టి.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా కె.ఆంజనేయులు, కార్యదర్శిగా ఎల్.వి.రామకృష్ణారావు, కోశాధికారిగా ఎం.శ్రీనివాసరావు, సహాయ కార్యదరిగా కృష, మహిళా ప్రతినిధిగా సీహెచ్.అరుణలు ఎన్నికయ్యారు. వీరిని సభ్యులంతా అభినందించారు.

సంస్థాగత ఎన్నికలు పూర్తిచేయండి

- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు

కోటవురట్ల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పార్టీ సంస్థాగత ఎన్నికలను సకాలంలో పూర్తిచేయాలని టీడీపీ ప్రధాన జిల్లా కార్యదర్శి లాలం కాశీనాయుడు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ గ్రామంలో కమిటీలను ఎన్నుకొని పార్టీ బలోపేతకు కృషిచేయాలని చెప్పారు. సీనియర్ల సమన్వయంతో కమిటీలను ఎన్నుకోవాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటి నుంచే సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వేచలపు జనార్దన్, లింగంనాయుడు, పి.సూర్యారావు, సుంకర్ బాబ్జి, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా సంస్థాగత ఎన్నికలు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాల్మన్‌పేట, వెంకటనగరం గ్రామాల్లో బుధవారం టీడీపీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, బూత్ ఇన్‌చార్జులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ సభ్యులు పార్టీ అభివృద్ధికి కష్టపడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాసరావు, బి.కాశీవిశ్వనాథ్, జి.శ్రీనివాసరావు, యాళ్ల వరహాలు, వి.సత్యనారాయణ, సిహెచ్.రాంబాబు, సిహెచ్.ప్రదీప్, పిర్ల కళ్యాణి, ఎం.అశోక్, శివ, వి.అప్పారావు, కె.శివ, కె.శ్రీను, పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాలు

నక్కపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో ఈ నెల 28 నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయాధికారి కె.జనార్దన్ చెప్పారు. హైస్కూల్ పరిధిలో చదువుతున్న పిల్లలు వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోపగర్చుకునేలా చూడాలని కోరారు. విద్యార్థుల కోసం కథా, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందుబాటులో వున్నాయన్నారు. వీటితో పాటు పుస్తక సమీక్ష, క్విజ్, ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. హైస్కూల్ హెచ్‌ఎం కవిత పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రైతు నిరసన

నక్కపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపాడుకు చెందిన కుర్రా రమణ అనే రైతు న్యాయం చేయాలని బుధవారం నిరసన తెలిపారు. తమ పూర్వీకుల పేరున 30 సెంట్ల భూమి ఆన్‌లైన్‌లో వుందని, తాము సాగు చేసుకోవడానికి వెళ్తుంటే వేరొకరు అడ్డుకుంటున్నారని వాపోతూ సెల్‌టవర్ ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా, తహసీల్దార్ నరసింహమూర్తి చొరవతో రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. బాధితుడి వద్ద వున్న పత్రాలు పరిశీలించారు. ఆధారాలు లేకుండా ఎవరైనా భూమిలోకి వెళ్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ విషయమై అడ్డుకుంటున్న వారితో తమ సిబ్బంది మాట్లాడతారని తహసీల్దార్ చెప్పారు.

టూరిస్టులపై దాడి పిరికిపంద చర్య

పాయకరావుపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కాశ్మీర్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి పిరికిపంద చర్య అని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్ అన్నారు. ఈ దాడిలో 30 మంది మృతి చెందడం, పలువురు గాయపడడం విచారకరమని వాపోయారు. మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. అనంతరం మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు కోలుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్. రాయవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కొరుప్రోలు, ఎస్.రాయవరం సబ్‌స్టేషన్ల పరిధిలోని రేవుపోలవరం, చినఉప్పలం, బంగారమ్మపాలెం, కొత్తరేవుపోలవరం గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఈపీడీసీఎల్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులంతా గమనించాలని కోరారు.

టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా

పాయకరావుపేట/రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలల్లో సత్తా చాటారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈ ఏడాది 67.42 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 706 మంది పరీక్షలు రాయగా, వీరిలో 476 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన షేక్ ఆయేషాకి 580/600 మార్కులు, గుంటపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గట్టెం ధనలక్ష్మి 580/600 మార్కులు, మంగవరం జడ్పీ పాఠశాలకు చెందిన పులి తనుశ్రీ 574/600 మార్కులు సాధంచారు. మరో 12 మంది 500పైగా మార్కులు సాధించి సత్తాచాటారని ఎంఈవో కేఎస్.గాంధీ తెలిపారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలో అత్యధికంగా గుంటపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 36 విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు వీరిలో 28 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. గుంటపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గట్టెం ధనలక్ష్మికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి, గెడ్డం కన్నబాబు తదితరులు అభినందనలు తెలిపారు.

శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రభంజనం



594 మార్కులు సాధించిన భానుతేజస్‌ని అభినందిస్తున్న సీహెచ్‌వీకే.నరసింహారావు

ఈ ఏడాది పదో తరగతి పరీక్షల ఫలితాల్లో శ్రీప్రకాష్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వీరిలో ఎన్.భానుతేజస్ 594/600, సామిరెడ్డి గీతిక 593/600, కడిమి అర్చన 592/600, నకురు రుత్విక 592/600, మాదాన స్నేహిత్ 590/600 మార్కులు సాధించారు. ఈ ఏడాది తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్ తెలిపారు. వీరిలో 91 మంది విద్యార్థులు 550/600కి పైగా మార్కులు, 155 మంది 500/600లకు పైగా మార్కులు సాధించారన్నారు. కాగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సీహెచ్‌వీకే.నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్.మూర్తి, హెచ్‌ఎంలు డీవీ.శ్రీనివాస్, సీతారాణితో పాటు పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



కోటవురట్ల జడ్పీహెచ్ పాఠశాలలో టాపర్లను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కోటవురట్లలో...

కోటవురట్ల: మండలంలో 444 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 437 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 96 శాతం ఫలితాలు వచ్చినట్టు ఎంఈవో రామారావు తెలిపారు. కోటవురట్ల బాలికోన్నత పాఠశాలలో 86 మంది పరీక్షలు రాయగా 86 ఉత్తీర్ణులై శతశాతం ఫలితాలు సాధించినట్టు చెప్పారు. సుర్ల జాహ్నవి 589 మార్కులు, మండల టాపర్, టి.జయశ్రీ 580 మార్కులతో మూడో స్థానం సాధించినట్టు చెప్పారు. అలాగే ఉన్నత పాఠశాలలో 87కు 85 మంది, పాములవాక జడ్పీ పాఠశాలలో 77కు 77 మంది, కోటవురట్ల ప్రభుత్వ హైస్కూల్‌లో 80కి 75 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే కేజీబీవీలో 30కు 32 మంది ఉత్తీర్ణులయ్యారు. 13 మంది 500పైగా మార్కులు సాధించారు. కె.వెంకటాపురం జెడ్‌పీహెచ్ పాఠశాల విద్యార్థులు 64 మంది పరీక్షలు రాయగా 61 మంది ఉత్తీర్ణులయ్యారు.

నక్కపల్లిలో...

నక్కపల్లి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. ప్రతిభావంతులను ఆయా గ్రామాల పెద్దలు, ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. వేంపాడు హైస్కూల్‌కు చెందిన కొయ్య విద్యాసాగర్ 588 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచాడు. నక్కపల్లి బాలికోన్నత పాఠశాలకు చెందిన నాగస్వాతి, గన్నెమ్మ అనే ఇద్దరు బాలికలు 577 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.గాయత్రి 576 మార్కులు సాధించారు. అలగే మండలంలోని 13 పాఠశాలల నుంచి మొత్తం 956 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 693 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలం పరిధితో 72 శాతం ఉత్తీర్ణత లభించినట్టు ఎంఈవో కె.నరేశ్ తెలిపారు.

ఎస్.రాయవరంలో...

ఎస్.రాయవరం: పదో తరగతి పరీక్షలకు సంబంధించి బుధవారం విడుదలైన ఫలితాల్లో మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల తరపున లింగారాజుపాలెం మహాత్మ జ్యోతీరావు పూలే (ఎంజేపీ) పాఠశాలకు చెందిన పి.కార్తిక 588 అత్యధిక మార్కులతో టాపర్‌గా నిలిచాడు. అలాగే వై.నాగవెంకట సత్య పల్లవి 587 మార్కులు సాధించారు. సైతారుపేట పాఠశాలకు చెందిన జి.అనుష్క (586), ఎస్.రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి.జాహ్నవి (586), కొరుప్రోలు పాఠశాలకు చెందిన కె.అనిష్‌కుమార్ (578), ఉప్పరాపల్లి పాఠశాలకు చెందిన ఎస్.పావని (577), లింగరాజుపాలెం ప్రభుత్వ పాఠశాలకు చెందిన జి.పల్లవి (576) అత్యధిక మార్కులు సాధించారు. మరుకొందరు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 500 దాటి మార్కులు సాధించారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి వినయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన జె.హేమశ్రీ (593) అత్యధిక మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చెందిన ఆర్.మాదుర్యకుమార్ అనే విద్యార్థి (591) మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. అలాగే ఎస్.రాయవరం, ఉప్పరాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు లింగరాజుపాలెం ఎంజేపీ పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు ఆదర్శ, వినయ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు చెందిన విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం పాఠశాలలకు చెందిన మొత్తం 945 మంది పదో తరగతి పరీక్షలు రాయగా, అందులో 885 మంది ఉత్తీర్ణులయ్యారు. 93.65 శాతం ఫలితాలు వచ్చాయి. నారాయణపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కోనవానిపాలెం గ్రామానికి చెందిన ఈ దుర్గ అనే విద్యార్థిని 502 మార్కులు సాధించి పాఠశాలకు టాపర్‌గా నిలవడంతో, విద్యార్థిని దుర్గతో పాటు ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 979 అత్యధిక మార్కులు సాధించిన పూజిత గ్రామానికి చెందిన పలువురు నేతలు, టీడీపీ మండల అధ్యక్షుడు అబద్ధం విద్యార్థులను కేక్ కట్ చేయించి అభినందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు జి.రామకృష్ణ, ఎస్.బాబూరావు, కోన అప్పలరాజు, మామిడి నాగరాజు, సత్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



580 మార్కులు సాధించిన ధనలక్ష్మిని అభినందిస్తున్న గెడ్డం బుజ్జి

ధర్మారావు సేవలు భేష్: డీఈవో అప్పారావునాయుడు



గుర్రాజుపేట హెచ్‌ఎం ధర్మారావును సన్మానిస్తున్న డీఈవో

ఎస్.రాయవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుర్రాజుపేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేకేఎల్ఎన్ ధర్మారావు సేవలు ప్రశంసనీయమని జిల్లా విద్యా శాఖాధికారి అప్పారావునాయుడు పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో బుధవారం ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో హెచ్‌ఎంను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ధర్మారావు ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పలు పాఠశాలలకు అందించిన సేవలను కొనియాడారు. తరువాత అప్పారావు చేతుల మీదుగా ధర్మారావును సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుట్ర అప్పారావు, కె.శ్రీనివాసరావు, వై.శ్రీనివాసరావు, టి.కాశీలు, హుస్సేన్, కనకరావు, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ శ్రీను పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పార్టీలో కష్టపడిన వారికి ఎపుడూ గుర్తింపు ఉంటుందని వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం లభిస్తుందని, పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యునిగా, నీటి సంఘం డైరెక్టర్‌గా పదవులు నిర్వహించిన గంగిరెడ్ల వెంకటరమణ గ్రామానికి అనేక సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, వైసీసీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, నాయకులు ఎస్.నరసింహమూర్తి, డి.బాబూరావు, డి.రాజేష్‌ఖన్నా, డి.వెంకటేశ్వరరావు, చేపల తాతాజీ, జి.శ్రీనివాసరావు, బాలకృష్ణారెడ్డి, పన్నీరు పాపారావు, కోడా కోటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా


విద్యార్థులను అభినందిస్తున్న నలంద స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్

నర్సీపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. నర్సీపట్నం మండలంలో 1050 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 881 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి శ్రేణిలో 699 మంది, ద్వితీయ శ్రేణిలో 177, తృతీయ శ్రేణిలో 86 మంది ఉత్తీర్ణత సాధించారు. వేములపూడి పీబీఎం జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థిని పొన్నగంటి పద్మప్రియ 588 మార్కులతో టౌన్ టాపర్‌గా నిలిచింది. పెదబొడ్డేపల్లి ఏపీ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థి చొక్కాకుల కిశోర్, వేములపూడి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని గవిరెడ్డి లక్ష్మీతేజశ్రీ, నర్సీపట్నం జెడ్పీహెచ్ స్కూల్ (మెయిన్) విద్యార్థి పేరూరి హర్షవర్దన్ 587 మార్కులతో పట్టణంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. నర్సీపట్నం అంబేడ్కర్ గురుకుల బాలిక పాఠశాల విద్యార్థిని కాగిత రోషిణి 585 మార్కులతో తృతీయ స్థానం సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈవోలు తలుపులు, నాగేంద్ర, హెచ్‌ఎం అభినందించారు.

నలంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో...

నర్సీపట్నం నలంద ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 92 మంది పదో తరగతి పరీక్షకు హాజరుకాగా 44 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు. అలాగే 20 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారు. వీరిలో ఎం.కావ్య, కె.జోష్నవిబాయ్ 593 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎస్.రాజేశ్, సీతా చంద్రిక, ప్రిన్సిపాల్ ఎం.నాయుడు అభినందించారు.

మాకవరపాలెంలో...


మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మాకవరపాలెం: మండలంలో టెన్త్ పరీక్షల్లో తామరం గ్రామానికి చెందిన నూకల జగదీశ్ మండల టాపర్‌గా నిలిచాడు. మొత్తం 585 మార్కులు సాధించాడు.మండలంలో మొత్తం ఐదు ఉన్నత పాఠశాలల్లో 422 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 317 మంది పాసైనట్టు మండల విద్యాశాఖ అధికారి జూనుప్రసాద్ తెలిపారు. మండల వ్యాప్తంగా 76 శాతం మంది పాసైనట్టు చెప్పిరు. అలాగే జి.కోడూరు హైస్కూల్‌కు చెందిన చెవ్వాకుల నవదీప్ 580 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచాడు. అలాగే కస్తూర్బాగాంధీ పాఠశాల నుంచి రొంగలి గమిత రాజేశ్వరి 548 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారు. మాకవరపాలెం హైస్కూల్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని ఎంఈవోలు జూను ప్రసాద్, మూర్తితో పాటు హెచ్‌ఎం అచ్యుత్‌రామయ్య అభినందించారు.

కృష్ణాదేవిపేటలో...


టాపర్‌గా నిలిచిన రమ్యను అభినందిస్తున్న హెచ్‌ఎం నాగభూషణం

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం హైస్కూల్‌లో 140 మంది విద్యార్థులకు 133 మంది ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్‌ఎం నాగభూషణం తెలిపారు. ఈ సిద్ధాబత్తుల రమ్య 565 మార్కులు సాధించి హైస్కూల్ టాపర్‌గా నిలిచింది. అలాగే కృష్ణాదేవిపేట పాఠశాలలో ద్వితీయ వై.వనిత 563 మార్కులు సాధించింది.చోద్యం హైస్కూల్‌లో 36 మంది విద్యార్థులకుగాను 29 మంది ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. వీరిలో ఆరుగురికి 532 మార్కుల్ వచ్చాయని చెప్పారు. వీరిని హెచ్‌ఎంలు నాగభూషణం, శ్రీనివాసరావు, తల్లిదండ్రుల కమిటీల ఛైర్మన్లు లగుడు రాజు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు రమేశ్, రామరాజు, టీవీ రమణ అభినందించారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు

నాతవరంలో...


583 మార్కులతో టాపర్‌గా నిలిచిన విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో

నాతవరం: టెన్త్ పరీక్షలలో గునుపూడి హైస్కూల్‌కు చెందిన గానుగుల ప్రశాంతి 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే నాతవరం హైస్కూల్‌కు చెందిన వై.ప్రేమ్‌కుమార్ 580 మార్కులత ద్వితీయ స్థానం, మర్రిపాలెం కేజీబీవీ విద్యార్థిని పి.వర్షిణీ 572 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా గానుగుల ప్రశాంతిని ఎంఈవో-2 కె.వరహాలబాబు అభినందించారు. ఈ ఏడాది నాతవరం మండలం నుంచి 436 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 376 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 86 శాతం మంది పాస్ అయ్యారు. నాతవరం హైస్కూల్‌లో 87 శాతం, ఎంబీపట్నం హైస్కూల్ 81, చమ్మచింత 90, తాండవ 97, రామన్నపాలెం 100 శాతం, కస్తూరిబాగాంధీ పాఠశాల 97, గునుపూడి 87 శాతం ఉత్తీరత సాధించినట్టు చెప్పారు.

గొలుగొండలో...

గొలుగొండ: గుండుపాల హైస్కూల్‌కు చెందిన వానపల్లి గౌతమి 566 మార్కులు సాధించి మండల టాపర్ నిలిచింది. మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలు, కెజీబీవీ, ఏపీఆర్ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు 588 మంది హాజరుకాగా 452 మంది ఉత్తీర్ణత సాధించారు. 81 శాతం ఉత్తీర్ణత వచ్చినట్టు ఎంఈవో మూర్తి తెలిపారు. కొత్తమల్లంపేటలో 36 మంది పరీక్షలకు హాజరుకాగా 29 మంది, పాకలపాడులో 35 మందికి 30, చీడిగుమ్మలలో 61 మందికి 43, కొత్తఎల్లవరంలో 30 మందికి 19, జోగంపేటలో 74 మందికి 48, ఏపీఆర్‌లో 74 మందికి 61, కేజీబీవోలో 38 మందికి 31, గుండుపాలలో 34 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు.

చోడవరంలో...


టాప్ త్రీలో నిలిచిన విద్యార్థిని రామగాయత్రిని అభినందిస్తున్న హెచ్‌ఎం

చోడవరం: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 92 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల నుంచి 1103 మంది పది పరీక్షలకు హాజరుకాగా, 1012 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి 700 మంది విద్యార్థులు హాజరుకాగా 614 మంది పాసై 88 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇక జ్యోతిబాపూలే హైస్కూల్, కేజీబీవీ హైస్కూల్స్‌లో శతశాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు హైస్కూళ్లలో 98 శాతం ఉత్తీర్ణత వచ్చింది. మండలంలో టాపర్‌గా 597 మార్కులతో శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థిని ఎడ్ల మోనిష నిలువగా, ప్రభుత్వ స్కూళ్లలో స్థానిక కొత్తూరు జెడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థిని ఎ.రామగాయత్రి 590 మార్కులు సాధించి ప్రభుత్వ హైస్కూళ్లలో మండల టాపర్‌గా నిలిచింది. అలాగే కొత్తూరు జెడ్పీ బాలికల హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని ఆత్రేయపురపు రమాగాయత్రీ జిల్లా పరిషత్ హైస్కూళ్లలో అత్యధిక మార్కులు 590 సాధించిన మూడో విద్యార్థినిగా నిలిచింది. ఈ స్కూల్‌కు చెందిన సీహెచ్.కీర్తి 588 మార్కులు సాధించి మండలంలో ప్రభుత్వ హైస్కూళ్ల పరంగా ద్వితీయ స్థానం, చల్లా స్రవంతి 584 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచారు. ఈ హైస్కూల్‌నుంచి 92 మంది పరీక్షలకు హాజరుకాగా, ఇందులో 36 మంది 500 మార్కులుపైబడి సాధించిన వారు ఉండడం విశేషం. ఈ హైస్కూల్ ఉత్తీర్ణత శాతం 92 శాతం ఉంది. జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థినులు పది ఫలితాల్లో సత్తా చాటడంతో హైస్కూల్ హెచ్‌ఎం ఐ.వి.రామిరెడ్డి, ఉపాధ్యాయినులు, పాఠశాల ఛైర్మన్ గుమ్మాల సత్య విద్యార్థినులను అభినందించారు.

శ్రీవిజ్ఞాన్ స్కూల్ జోరు


ఎడ్ల మోనిష | డోలా హరిణి | బాలాజీ

చోడవరం: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని ఎడ్ల మోనిషా 597 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. ఇదే స్కూల్‌కు చెందిన పి.డోలాహరిణి 595 మార్కులు, బాలిబోయిన బాలాజీ 594, కె.పవన్ కుమార్‌నాయుడు 592, డి.గ్రీష్మ 590 మార్కులు సాధించారు. ఈ ఏడాది 157 మంది పరీక్షలకు హాజరుకాగా 120 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించినవారు ఉండడం విశేషం. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ ఎం.ఎం.కె.రాజు, ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి అభినందించారు.

రావికమతంలో...

రావికమతం: మండలంలో పదో తరగతి ఫలితాల్లో 88 శాతం ఉత్తీర్ణత లభించింది. గతేడాది కంటే ఈ ఏడాది ఐదు శాతం ఉత్తీర్ణత పెరిగింది. రావికమతం బాలురు, రావికమతం బాలికలు, చినపాచిల, మేడివాడ, కొత్తకోట, దొండపూడి, టి.అర్జాపురం, తోటకూరపాలెం, జెడ్.కొత్తపట్నం, జెడ్పీ హైస్కూల్‌లతోపాటు మరుపాక ఏపీ మోడల్ స్కూల్, గర్నికం కేజీబీవీల నుంచి మొత్తం 779 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 686 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలురు 341 మందికాగా, బాలికలు 345 మంది ఉత్తీర్ణలయ్యారు. రావికమతం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎం.సుజన 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మరుపాక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇ.ధనలక్ష్మి 577, ఎస్.తనుజ్ 571 మార్కులు సాధించగా, చినపాచిల హైస్కూల్ విద్యార్థిని పి.గాయిత్రి 575, రావికమతం బైస్కూల్ విద్యార్థి ఎం.వనితశ్రీ 574, గర్నికం కేజీబీవీ విద్యార్థిని వి.లాస్య 568 మార్కులు సాధించారు. ఈ ఏడాది పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యా శాఖ అధికారులు అభినందించారు.

బుచ్చెయ్యపేటలో...

బుచ్చెయ్యపేట: మండలంలోని విజయరామరాజుపేట జడ్పీ హైస్కూల్‌కి చెందిన కాండ్రేగుల శంకర్ 581 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన్ను ఎంఈవో బుద్ద కాశీవిశ్వేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొడ్డి కిశోర్, హెచ్‌ఎం ఉదయ్‌భాస్కర్, ఎస్‌ఎంసీ ఛైర్మన్ వేగి గోవిందరావు అభినందించారు. సీతయ్యపేట హైస్కూల్‌లో విద్యార్థిని కొండపల్లి శ్రీలక్ష్మి 578 మార్కులు సాధించగా, ఇదే స్కూల్‌లో పెదపూడి గ్రామానికి చెందిన విజయజ్యోతి 578 మార్కులతో మండల ద్వితీయ స్థానంలో నిలిచాడు. వీరిని ప్రధానోపాధ్యాయులు విష్ణు, ఉపాధ్యాయ సిబ్బంది, సర్పంచ్ వజ్రపు ఇందిరాశ్రీను, వి.బాబూరావు, రాజీబాబు, సంజీవరావు అభినందించారు.

రోలుగుంటలో...

రోలుగుంట: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మండలంలోని ఎనిమిది జడ్పీ పాఠశాలలు, ఒక కేజీబీవీ విద్యాలయం నుంచి మొత్తం 330 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 279 మంది ఉత్తీర్ణత అయ్యారు. 51 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మొత్తం 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో జాన్ ప్రసాద్ తెలిపారు. కాగా కేజీబీవీ విద్యాలయం ఈ ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించారు. మండల టాపర్‌గా కేజీబీవీ విద్యార్థిని లగుడు హర్షిత 578/600 నిలిచింది. ఇదే విద్యాలయం విద్యార్థి గాలి కౌశల్య 573/600 మార్కులు, రోలుగుంట జడ్పీ పాఠశాల విద్యార్థిని అలంక వర్షిణి 570/600 మార్కులు సాధించినట్టు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యాలయం ఎస్‌వో తులసీ మండల టాపర్‌గా నిలిచిన హర్షితను అభినందించారు.


మండల టాపర్ హర్షితను అభినందిస్తున్న కేజీబీవీ ఎస్‌వో తులసీ

మాడుగులలో...

మాడుగుల రూరల్: మండలంలోని వీరనారాయణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్లపు జశ్వంత్ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 584 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. ఈ ఏడాది మండలంలో 705 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 613 మంది పాసయ్యారు. 92 మంది ఫెయిలయ్యారు. రెండో స్థానంలో గాదిరాయి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కోరుకొండ మౌనిక 583, మూడో స్థానంలో కేజేపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఆడారి ఉషశ్రీ 581 నిలిచారు.

దేవరాపల్లిలో...

దేవరాపల్లి: మండలంలో 338 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 258 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవోలు పడాల్ దాస్, ఉషా కుమారి తెలిపారు. వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుంపా ఉదయ్‌కుమార్ 600-590 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. కలిగొట్లకు చెందిన విద్యార్థికి మార్కులు సాధించగా, తెనుగుపూడికి చెందిన పి.రోహిత్ 572, దేవరాపల్లికి చెందిన ఎన్.చరణ్ 571 మార్కులు, కె.వాసవి 567 మార్కులు సాధించారు. తెనుగుపూడి గురుకుల పాఠశాలకు చెందిన పి.సాయికుమార్ 561, కె.జీ.బీవీలో కె.త్రిపుర కల్యాణికి 543, పెద్దాడ శ్రావణి 543 మార్కులు సాధించారు. 39 మంది పరీక్షలు రాయగా 33 మంది పాసయ్యారు. అలాగే మండలంలోని ఎం.అలమండకు చెందిన కోసూరు మౌనిక 593 మార్కులు సాధించింది. వీరిని ఎంఈవో పడాల్‌దాస్, ఉషాకుమారి, హెచ్‌ఎం నరసింహమూర్తి అభినందించారు.

చీడికాడలో...


విద్యార్థినికి స్వీట్లు తినిపిస్తున్న చీడికాడ ఎంఈవో బొంజుబాబు

చీడికాడ: మండలంలో 11 పాఠశాలల నుంచి ఈ ఏడాది 470 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 452 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 96 శాతం ఫలితాలు వచ్చాయి. వీరిలో చీడికాడ కేజీబీవీ, కోనాం బాలికల గురుకుల పాఠశాల వందశాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో ఉండగా, 70 శాతం ఉత్తీర్ణతతో కోనాం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల ఆఖరి స్థానంలో నిలిచింది. పాఠశాలల వారీగా చీడికాడ కేజీబీవీలో 40 మందికి గాను 40 మంది ఉత్తీర్ణులు కాగా, కోనాంలో గురుకుల బాలికల పాఠశాలలో 78 మందికి 78, మంచాల మోడల్ స్కూల్‌లో 77కి 75 మంది, చీడికాడ ప్రభుత్వ హైస్కూల్ నుంచి 34 మందికి 33, తురువోలు హైస్కూల్ నుంచి 42 మందికి 40, ఖండివరం హైస్కూల్ నుంచి 30 మందికి 28, అప్పలరాజుపురం హైస్కూల్ నుంచి 58 మందికి 56, బైలపూడి హైస్కూల్ నుంచి 22కి 20 మంది, చుక్కపల్లి హైస్కూల్ నుంచి 25కి 22మంది ఉత్తీర్ణులయ్యారు. వరహాపురం హైస్కూల్ నుంచి 54మందికి 52మంది ఉత్తీర్ణత సాధించారు. కోనాం గిరిజన బాలుర పాఠశాల నుంచి 10 మందికి ఏడుగురు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఎంఈవో కె.బొంజుబాబు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కరించారు. కాగా, కోనాం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని నబి తనుశ్రీ 590 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

కె.కోటపాడులో...

కె.కోటపాడు: మండలంలోనిఇ చౌడువాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన మజ్జి రవి 581 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచాడు. మండల వ్యాప్తంగా ఏడు ప్రభుత్వ పాఠశాలతో పాటు ఒక కస్తూరిబా స్కూల్ ఉన్నప్పటికీ ప్రభుత్వ స్కూల్‌లో మొదటిస్థానం ఉన్నాయి. మజ్జి రవిని ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అయ్యన్న విద్యా సంస్థలో పదో తరగతి చదివిన బగడి దివ్యక 584 మార్కులు సాధించింది. మండలంలో 485 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 433 మంది ఉత్తీర్ణులయ్యారు.

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా


పెదబొడ్డేపల్లి కూడలిలో డ్రోన్ ఎగురవేస్తున్న డీఎస్పీ

నర్సీపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాతో నిఘా పెట్టారు. బుధవారం డీఎస్పీ శ్రీనివాసరావు, పట్టణ సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో పెదబొడ్డేపల్లి ప్రాంతంలోని ఎస్సీ కాలనీ, థెరెసా కాలనీ, నర్సీపట్నం ఆర్టీసీ కాంపెక్స్, శివపురం ప్రాంతాల్లో డ్రోన్ ఎగరవేశారు. పట్టణంలో డ్రోన్‌తో పర్యవేక్షణ చేస్తూ బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు.

బ్యాంకు లింక్ లేకుండా రుణాలు ఇవ్వాలి



టీడీపీ ఎస్సీ సెల్ కమిటీ సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

నాతవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బ్యాంకులతో లింక్ లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బంగారు సూరిబాబు కోరారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఎస్సీ సెల్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎన్.విజయ్‌కుమార్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య, టీడీపీ మండల మహిళ అధ్యక్షురాలు సత్యవతి పాల్గొన్నారు.

జడ్పీహెచ్ పాఠశాల గ్రంథాలయానికి వస్తువుల వితరణ

చీడికాడ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): తురుకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి పలు వస్తువులను బహూకరించారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఎంఈవో బి.కాశీవిశ్వేశ్వరరావు సూచించారు. కార్యక్రమంలో మెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, నోబుల్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.రమణ, గ్రామ నాయకులు వెంకునాయుడు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మే 1 నుంచి యోగా శిక్షణ శిబిరం

▸▸ యోగా గురువు పుల్లేటి సతీశ్

చోడవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిధిలో బాల బాలికలకు వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పతంజలి యోగా కేంద్రం డైరెక్టర్, యోగా గురువు పుల్లేటి సతీశ్ తెలిపారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఎల్.వి.రమణ ఆదేశాల మేరకు ఈ వేసవిలో యోగా శిక్షణ శిబిరం స్థానిక ఉషోదయ విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగుతుందని, శిక్షణ పొందిన బాలలకు సర్టిఫికెట్లు ఇస్తామని ఆయన తెలిపారు. యోగా శిక్షణ పొందదలచుకున్న బాలబాలికలు 9291276900 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

గంజాయి నిర్మూలనకు చర్యలు: ఎస్ఐ

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): గంజాయి నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ వై.తారకేశ్వరరావు చెప్పారు. బుధవారం భీమవరం పోలీస్ చెక్‌పోస్టు, గ్రామాల్లో డ్రోన్ కెమెరాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతూ అనుమానిత వాహనాలను తనిఖీలు చేస్తున్నట్టు చెప్పారు. డ్రోన్ కెమెరాలతో గంజాయి అక్రమ రవాణా, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

నాతవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండంలోని మాదవనగరం గ్రామంలో ఉపాధి కూలీలకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ సంయోజిక్ గవిరెడ్డి త్రినాథ్ మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకానికి ఉపాధి ద్వారా కేంద్రం నిధులు కేటాయిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూనిశెట్టి భారతి, బొడ్డు వెంకటరజనీ, దేవి, కునిశెట్టి అనిల్, గోవింద్, శివలంక మనేశ్, శివాజీ పాల్గొన్నారు.

4,600 లీటర్ల బెల్లం పులుసు ధ్వంసం

మాడుగుల రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పాడేరు ఘాట్‌లోని వంట్లమామిడి, చోడపల్లి గ్రామాల శివార్లలోని కొండ ప్రాంతంలో నాటుసారా బట్టీలపై బుధవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర, సిబ్బందితో కలిసి దాడి చేశారు. 40 లీటర్ల సారా, 4,600 లీటర్ల బెల్లం పులుసును ధ్వంసం చేశారు. సారా తయారీదారుల కోసం ఆరా తీస్తున్నామని, వారిపై కేసు నమోదు చేస్తామని సీఐ ఉపేంద్ర చెప్పారు.

రెండు గడ్డి కుప్పలు దగ్ధం

నాతవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గాడి వెంకటరమణకు చెందిన రెండు గడ్డి కుప్పలు బుధవారం దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో 70 వేల రూపాయలు వరకు నష్టం వాటిల్లిందని రైతు వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

గుడివాడలో అక్రమంగా నల్లరాయి తవ్వకాలు

▸▸ అధికారులను చూసి ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ పరారీ


నల్లరాయి క్వారీ వద్ద మెటల్ తవ్వకాలకు ఉంచిన ఎక్స్‌కవేటర్

రావికమతం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో గుడివాడ రెవిన్యూ పరిధిలోని గొంప సమీపంలో కొండపై అనుమతులు లేకుండా గుట్టుగా నల్లరాయి తవ్వకాలకు యంత్రాలతో చేపడుతున్నారు. విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి వెళ్లేసరికి ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ పరారీ అయ్యాడు. సర్వే నంబరు 338/2లో ఆర్‌ఈసీ రోడ్డును ఆనుకుని కొండపై నల్ల రాయి ఉంది. దీన్నిలో బుధవారం గుట్టుగా ఎటువంటి అనుమతులు లేకుండా యంత్రాలతో తవ్వకాలు నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకుండా నల్ల రాయిని తరలించేందుకు ప్రయయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై రావికమతం తహసీల్దార్ బి.వెంకట రమణను వివరణ కోరగా దీనిపై తమకు ఫిర్యాదు అందడంతో ఆర్ఐ సతీశ్‌ను విచారణకు పంపించామని చెప్పారు. ఆర్ఐ కొండపైకి వెళ్లేసరికి ఎక్స్‌కవేటర్ మాత్రమే క్వారీ వద్ద ఉందన్నారు. డ్రైవర్‌గాని, తవ్వకాలు జరిపే వారుగాని ఎక్కడా కానరాలేదని ఆయన తెలిపారు. దీంతో ఆర్ఐ ఇచ్చిన నివేదిక ప్రకారం నల్ల రాయి తవ్వకాలు చేసిన ఎక్స్‌కేవటర్‌కు ప్రత్యామ్నాయ ఆపరేటర్‌తో సమీపంలో అనుమతులతో నడుస్తున్న మెటల్ క్వారీ వద్దకు తరలించి ఉంచామని ఆయన పేర్కొన్నారు.

టీడీపీకి గ్రామ కమిటీలే పునాది

టీడీపీ మాడుగుల నియోజకవర్గ పరిశీలకుడు వాసురెడ్డి ఏసుదాసు


సమావేశంలో మాట్లాడుతున్న వాసురెడ్డి ఏసుదాసు

చీడికాడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధితో పనిచేసే గ్రామకమిటీలే పునాది అని మాడుగుల నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు వాసురెడ్డి ఏసుదాసు అన్నారు. చీడికాడ శివాలయంలో టీడీపీ మండల ఎన్నికల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది నెలలు పూర్తయిందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. అలాగే రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి గురించి గ్రామస్థాయిలో వివరించే గ్రామ కమిటీలను చైతన్యవంతులైన నాయకులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం ప్రతి రోజూ గ్రామాలకు వెళ్లి అందరితో సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. అలాగే కమిటీల్లో పార్టీ కోసం కష్టపడే వ్యక్తులను ఎంపికయ్యే విధంగా చూడాలని కోరారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ చంద్రబాబునాయుడు ప్రాధాన్యత ఇస్తారని ఆయన పేర్కొన్నారు. చిన్నచిన్న విభేదాలు ఉంటే పక్కనపెట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యతాప్రమాణాలతో తాండవ అభివృద్ధి పనులు చేపట్టాలి

నాతవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): తాండవ కుడి ఎడమ కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఈఈ బాలసూర్యం అధికారులను ఆదేశించారు. తాండవ కుడి కాలువ 1.44 కిలోమీటరు వద్ద రూ.19 లక్షలతో జరుగుతున్న మర్మతు పనులను డీఈఈ అనురాధతో కలసి ఆయన ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాలసూర్యం మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్‌లోగా తాండవ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు తాండవ ఎడమ కాలువల్లో జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాండవ ఏఈ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి బోర్లు ప్రారంభం

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిబ్బిడి గ్రామంలో తాగునీటి బోర్లును బుధవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రారంభించారు. తాగునీటి ఎద్దడి నివారణ కోసం విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో బోర్లు వేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జి.కోటేశ్వరరావు, నాయకులు డి.అప్పలనాయుడు, ఎం.సూర్యనారాయణ పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ నిధులతో సీతయ్యపేటలో ఎంపీపీ నాగేశ్వరిదేవి బోరు రిగ్గును ప్రారంభించారు. సర్పంచ్ వి.ఇందిరా శ్రీను, నేతలు కె.నాగేశ్, రాజిబాబు, బాబూరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

కొయ్యూరు మండలంలో 90 శాతం ఉత్తీర్ణత

కొయ్యూరు: పదవ తరగతి పరీక్షల్లో మండలంలో విద్యార్థులు 90 శాతం మేర ఉత్తీర్ణత సాధించారు. 11 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలతో పాటు గురుకుల పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ, కస్తూర్బా పాఠశాలలకు చెందిన 680 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల నుంచి 470 మంది హాజరుకాగా, 429 మంది ఉత్తీర్ణులయ్యారు. గురుకుల పాఠశాల నుంచి 77 మందికి శత శాతం ఉ త్తీర్ణులయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 57 మందిలో 52 మంది , బాలారం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 27 మందిలో 24 మంది, కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి 32 మందికి గానూ 29 మంది ఉత్తీర్ణులయ్యారు. గిరిజన పాఠాశాల వివరాలు...కొయ్యూరు బాలుర ఆశ్రమ పాఠశాల 1 నుంచి 37 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుగా, 33 మంది, కొమ్మూరు బాలురు ఆశ్రమ పాఠశాల- 2 లో 32 మందికి గానూ 30, శరభన్నపాలెం 23కు గానూ 18, డౌనూరు 37కు గానూ 36, నడింపాలెం 43 విద్యార్థులకు 38 మంది, చిట్టింపాడు 25కు 20 మంది, విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి రాజేంద్రపాలెంలో 55 మంది విద్యార్థినులకు 50 మంది, పి. మాకవరంలో 54కు 49 మంది, కొమ్మిక 30 మందికు గానూ 27, వైఎస్ పాకలు 54లో 52 మంది, రావణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో 80 మంది విద్యార్థినులకు గానూ 76 మంది ఉత్తీర్ణులయ్యారు.వీరిలో గురుకుల పాఠశాలకు చెందిన ఎల్ఎల్ ప్రతాప్ 544 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచాడు. జె వరుణ్ సిద్ధార్థ్ 534, కె. హర్షనాథ్ పడాల్ 533 మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో కె. గౌరి 531 మార్కులు, పి. దాలి 517 మార్కులు సాధించి విద్యార్థినుల విభాగంలో మండల స్థాయి టాపర్లు నిలిచారు. రావణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కూడా వాసవి 512 మార్కులు, గడుతూరి నాగలక్ష్మి 504 మార్కులు, కొర్రా రాణి 499 మార్కులు సాధించారు. కొ య్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎం. నాని 515 మార్కులు, ఎస్. నూర్జహాన్ 489 మార్కులు సాధించారు. బాలారం జడ్పీ హైస్కూల్‌కు చెందిన గాదిరాజు కీర్తన 499, వానపల్లి సత్యవేణి 499 మార్కులు.. బంటు రామచరణ్ 497 మార్కులు సాధించాడు.


ప్రతాప్ 544 కొయ్యూరు, గురుకులం


సిద్ధార్థ్ 534 కొయ్యూరు గురుకులం


హర్షనాథ్ 533 కొయ్యూరు గురుకులం


కె. గౌరి 531 కొయ్యూరు కస్తూర్బా పాఠశాల


పి. దాలి 517 కొయ్యూరు కస్తూర్బా


గౌరీ వరలక్ష్మి 531 కొయ్యూరు కస్తూర్బా


ఎం. నాని 515 కొయ్యూరు ప్రభుత్వ పాఠశాల


నాగలక్ష్మి (504) రావణాపల్లి ఆశ్రమ పాఠశాల


వాసవి (512) రావణాపల్లి


ఎండీ గౌసియా 548 సీలేరు డీఏవీ పాఠశాల


ఎస్‌కె సతార్‌బీ 540 సీలేరు డీఏవీ పాఠశాల


పెదబయలు మండల టాపర్ రమేశ్

పాడేరు మండలంలో 46 శాతం ఉత్తీర్ణత

పాడేరురూరల్: పదో తరగతి పరీక్షలకు మండలంలో 13 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 906 మంది హాజరు కాగా 421 మంది ఉత్తీర్ణత సాధించారు. 465 మంది ఫెయిలయ్యారు. దీంతో మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 46 శాతం ఉత్తీర్ణ నమోదైంది.500లకు పైగా మా ర్కులతో ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు మండల టాపర్‌లుగా నలిచారు. గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన కె.గంగాభవాని 577/600, దిగువమోదాపుట్టు గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలకు చెందిన ఎస్.త్రినాథ్ 569 , లోచలిపుట్టు గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలకు చెందిన ఎం.బన్ని 543 , ఏపీఆర్ పాఠశాలకు చెందిన పి.శ్రీవల్లి 512 మార్కులు సాధించారు. ఏపీఆర్ పాఠశాలకు చెందిన 137 మంది పరీక్షలకు హాజరుకాగా 79 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 62 మంది విద్యార్థులకు 17 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆ పాఠశాలకు చెందిన ముగ్గు మేఘణ 491 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. తలారిసింగి సీపీహెచ్‌స్కూల్ నుంచి 79 మందికి 28 మంది ఉత్తీర్ణులయ్యారు. 448 మార్కులతో బి.జగన్‌కుమార్ స్కూల్ టాపర్‌గా నిలిచాడు. కందమామిడి టీడబ్ల్యూ బాలికల పాఠశాల నుంచి 98 మంది హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. 468 మార్కులు కె.సునీత సాధించారు. దిగువమోదాపుట్టు టీడబ్ల్యూ పాఠశాల నుంచి 43 మంది హాజరుకాగా 31 మంది ఉత్తీర్ణులయ్యారు, గుత్తులపుట్టు టీడబ్ల్యూ బాలికల పాఠశాల నుంచి 105 మంది హాజరు కాగా 50 మంది ఉత్తీర్ణులయ్యారు, మల్కాపొలం టీడబ్ల్యూ పాఠశాల నుంచి 22 మందికి ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు, 377 మార్కులు సాధించిన ఎం.ఆర్యన్‌రాజేశ్ స్కూల్ టాపర్‌గా నిలిచాడు, డోకులూరు టీడబ్లూ పాఠశాల నుంచి 36 మందికి 10 మంది ఉత్తీర్ణులు కాగా ఆ పాఠశాల నుంచి 386 మార్కులు సాధించిన కొర్రా ఆలీబాబు స్కూల్ టాపర్‌గా నిలిచారు. శ్రీకృష్ణాపురం టీడబ్ల్యూ బాలికల పాఠశాల నుంచి 102 మందికి 51 మంది ఉత్తీర్ణులయ్యారు. 472 మార్కులతో జి.దీపిక స్కూల్ టాపర్‌గా నిలిచింది. లోచలిపుట్టు టీడబ్లూ పాఠశాల నుంచి 80 మంది హాజరు కాగా..52 మంది ఉత్తీర్ణత సాధించారు. రాయిగెడ్డ టీడబ్ల్యూ బాలికల పాఠశాల నుంచి 28 మందికి 5 గురు ఉత్తీర్ణులు కాగా ఆ పాఠశాలకు చెందిన జె.ప్రాణేశ్వరి 446 మార్కులు సాధించారు. టీడబ్ల్యూ ఇంగ్లీషు మీడియం స్కూల్ నుంచి 76 మంది హాజరు కాగా 19 మంది ఉత్తీర్ణులయ్యారు. 496 మార్కులు పి.స్వరూపరాణి సాధించింది. కేజీబీవీ పాఠశాల నుంచి 38 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా 22 మంది ఉత్తీర్ణులయ్యారు. కె.ఆత్మిక స్కూల్ టాపర్‌గా నిలిచింది.

అనంతగిరిలో 34శాతం ఉత్తీర్ణత

అనంతగిరి: మండలంలోని పదో తరగతి పరీక్షల ఫలితాలు 34 శాతానికి పడిపోయాయి. దీంతో విద్యార్థులు డీలా పడ్డారు. ఒక్కో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుంచి ఇద్దరు, ముగ్గురు చొప్పున ఉత్తీర్ణత సాధించడంపై సర్వత్రా విమర్శలు చోటుకుంటున్నాయి. మండలంలో వివరాలివి.. కేజీబీవీ 35 మందికి ఐదుగురు ఉత్తీర్ణతసాధించారు. గురుకులంలో 72 మందికి 50 మంది, శివలింగపురం పాఠశాలలో 42 మందికి ముగ్గురు ఉత్తీర్ణత సాధించారు. టోకూరులో 39 మందికి 12 మంది పాసయ్యారు. కొత్తవలసలో 53 మందికి 14 మంది, బొర్రాలో 43 మందికి ముగ్గురు, చిలకలగెడ్డలో 54 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించారు. లంగుపర్తిలో 35 మందికి నలుగురు, పెదబిడ్డలో 27 మందికి ఐదుగురు, పినకోటలో 35 మందికి నలుగురు ఉత్తీర్ణత సాధించారు. అనంతగిరి బాలికల-1లో 89 మందికి 28మంది, అనంతగిరి బాలికల-2లో 59 మందికి 25 మంది ఉత్తీర్ణత సాధించారు. భీంపోల్‌లో 58 మందికి 15 మంది పాసయ్యారు. జీనబాడులో 59 మందికి 20 మంది పాసయ్యారు.

సీలేరులో 153 విద్యార్థుల్లో 31 మంది ఉత్తీర్ణత

సీలేరు: జీకేవీధి మండలం సీలేరు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షా కేంద్రంలో ఉత్తీర్ణత బాగా తగ్గిపోయింది. సీలేరుకు చెందిన గిరిజన బాలుర గురుకుల పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, డీఏవీ పాఠశాల లకు చెందిన 153 మంది పరీక్షలకు హాజరు కాగా కేవలం 31 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 122 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. సీలేరు బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో 68 మంది విద్యార్థుల్లో కేవలం 9 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 33 మంది పరీక్షలు రాయగా ఒక్కరు కూడా పాస్ కాలేదు. జడ్పీ ఉన్నత పాఠశాల చెందిన 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా కేవలం ఆరుగు మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఏపీ జెన్‌కో కు చెందిన డీఏవీ పాఠశాల నుంచి 19 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 16 మంది ర్థులు పాస్ అయ్యారు. కాగా డీఏవీ పాఠశాలలో ఎండీ గౌసియా 548 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలివగా, ఎస్‌కె సతార్‌బీ 540 మార్కులు సాధించి పాఠశాలలో రెండవ స్థానంలో నిలిచింది.

ముంచంగిపుట్టులో 31 శాతం..

ముంచంగిపుట్టు: పదో తరగతి ఫలితాలు ఘోరంగా వెల్లువడ్డాయి.. మండలంలోని 15 పాఠశాలలు నుంచి 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 140 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 31.25 శాతం నమోదైంది.. బంగారుమెట్ట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన కిముడు తానుశ్రీ 480 మార్కులు సాధించి మండల టాఫర్‌గా నిలిచింది.. ఈ ఫలితాలపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి..

జీకేవీధిలో 18శాతం..

గూడెంకొత్తవీధి: మండలంలో పది ఫలితాల్లో 18శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో తగ్గి సత్యనారాయణ తెలిపారు. పెదవలస బాలుర ఆశ్రమ పాఠశాలలో 31 మందిలో ఒకరు, ధారకొండ 40మందికి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించలేదు. జర్రెల 36మందికి సున్నా, సప్పర్ల 27మందికి ముగ్గురు, జీకేవీధి బాలికలు 90మందికి తొమ్మిది మంది, రింతాడ బాలికలు 140కి 23 మంది, ఆర్‌వీనగర్ బాలికలు 50మందికి నలుగురు, జీకేవీధి బాలుర 35మందికి ఒకరు, జీకేవీధి కేజీబీవీ 38మందికి నాలుగు, పెదవలస ప్రభుత్వ పాఠశాల 19మందికి ముగ్గురు, సీలేరు జెడ్పీస్కూల్‌లో 33మందికి ఆరుగురు, డిఏవీ 19మందికి 16, ఆర్‌వీనగర్ శాంతిసాధన పాఠశాలలో 81మందికి 60మంది ఉత్తీర్ణులైనట్టు ఎంఈవో తెలిపారు.

టెన్త్ టాపర్ షర్మిలకు సత్కారం


అక్షర పాఠశాల విద్యార్థినిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

పాడేరు: పదో తరగతిలో 600లకు 580 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన శ్రీఅక్షర ఉన్నత పాఠశాల విద్యార్థిని జనపరెడ్డి షర్మిల ను స్థానిక ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు బుధవారం సత్కరించారు. అలాగే. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో శ్రీఅక్షర ఉన్నత పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులు 500 పైగామార్కులు సాధించారు. శెట్టి నవదీప్ 580, ఎస్.బాలకృష్ణ 546, కె.లక్ష్మీప్రసన్న 543, టి.ధనలక్ష్మి 533, ఎస్.భార్గవి 530, జి.చరణ్521, శశిరేఖ 519., ఎన్.గాయత్రి 509 మార్కులు సాధించారు. వీరిని విద్యార్థులకుప్రిన్సిపాల్ ఎ. రాజేశ్, స్కూల్ డైరెక్టర్ నరసింహమూర్తి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

పెదబయలులో 48 శాతం..

పెదబయలు: మండలంలో పదో తరగతిలో 48 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో కొమ్ము క్రిష్ణమూర్తి తెలిపారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మినహాయించి మొత్తం 13 పాఠశాలల నుంచి 603 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 276 మంది ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. 327 మంది విద్యార్థులు ఫెయిలైనట్టు చెప్పారు. అరడకోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థి అయినా కోడా పరమేశ్ 600 మార్కులకు గాను 481 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు.సీతగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి నేరోడి సందీప్ శివ 600 మార్కులకు గాను 475 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారన్నారుఉ. సీతగుంట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన వెచ్చంగి జోష్న 600 మార్కులకు గాను 471 మార్కులతో తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిందని ఎంఈవో తెలిపారు. కొరవంగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమా బాలుర పాఠశాలలో 21 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణులైనట్టు పేర్కొన్నారు.

డుంబ్రిగుడలో.. 18 శాతం

డుంబ్రిగుడ: పదవ తరగతి పరీక్షలో మండలంలో 18 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 13 పాఠశాలలు ఉండగా 573 మంది విద్యార్థులకుగాను 572 మంది పరీక్షకు హజరయ్యారు. వీరిలో 104 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, సోవ్వ బాలురు పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత కాలేదు. సోవ్వ పాఠశాలలో 24 మందికి 24 మంది, కేజీబీవీలో40 మందికి 40 మంది ఫెయిల్ అయ్యారు. కిల్లోగుడ, ప్రభుత్వ పాఠశాలలో 32 మందికి 14, కిల్లోగుడ ఇంగ్లీష్ పాఠశాలలో 57లో 17మంది ఉత్తీర్ణత సాధించారు. డుంబ్రిగుడ 4 పాఠశాలలకు 147 మందికి19 మంది ఉత్తీర్ణత అయ్యారు. అరకు గవర్నమెంట్ హై స్కూల్‌లో 28 మందికి ఇద్దరు పాసయ్యారు.

అరకులోయలో..

అరకులోయ: మండలంలోని 12 ఆశ్రమోన్నత పాఠశాలల నుంచి 726 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 256 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.472 మంది ఫెయిలయ్యారు. 35 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండలంలోని బీవీకే పాఠశాలకు చెందిన దివ్యతేజశ్రీ 600 మార్కులకు గాను 563 మార్కులతో మండలంలో టాపర్‌గా నిలిచింది. అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 45 మందిలో 12 మంది ఉత్తీర్ణులయ్యారు. కొత్తభల్లుగుడ టీడబ్ల్యూ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో 83 మందిలో 9 మంది మాత్రమే పాస్ అయ్యారు. 74 మంది బాలికలు ఫెయిల్ అయ్యారు. లోతేరు బాలుర ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 21 మందిలో ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఏపీఆర్ బాలురు (పివిటిజి) ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 74 మందిలో 24 మంది ఉత్తీర్ణులు కాగా 50 మంది ఫెయిల్ అయ్యారు. ఈ పాఠశాలలో కొర్ర 485 మార్కులుతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఏపీఆర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 98 మంది బాలికలు పరిక్షలు రాయగా 75 మంది ఏత్తీర్ణులు కాగా 23 మంది ఫెయిల్ అయ్యారు. జి.తులసి 600 మార్కులకు గాను 504 మార్కులు సాధించింది. బస్కీ టీడబ్ల్యూ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో 25 మందిలో కేవలం ఒక్కరు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. అరకులోయ కంఠబౌంసుగుడ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 91 మంది బాలుర పరీక్ష రాయగా, 25 మంది మాత్రమే పాస్ అయ్యారు.రవ్వలగుడబాలుర పాఠశాల నుంచి 90 మంది బాలుర పరీక్షలకు హాజరు కాగా 11 మంది ఉత్తీర్ణులయ్యారు. అరకులోయ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 97 మంది బాలికలకు 55 మంది ఉత్తీర్ణులయ్యారు. గన్నెల బాలికల ఆశ్రమోన్నత పాఠశాల నుంచి 34 మంది బాలికల్లో 7 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీ యండపల్లివలస బాలికల పాఠశాల నుంచి 40 బాలికలు హజరుకాగా 15 మంది ఉత్తీర్ణులయ్యారు. అరకులోయ క్రీడా పాఠశాల నుంచి 28 మందిలో 19 మంది ఉత్తీర్ణులయ్యారు.


దివ్యతేజశ్రీ 563 అరకు బీవీకే పాఠశాల

చింతపల్లిలో 18.8శాతం ఉత్తీర్ణత

చింతపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో పదో తరగతి ఫలితాల్లో 18.8శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు స్థానిక ఎంఈవో పీబీవీవీవీ ప్రసాద్ తెలిపారు. చింతపల్లి బాలుర ఆశ్రమ పాఠశాల-1లో 97మందికి ఎనిమిది మంది ఉత్తీర్ణత సాధించగా సోమెల ఏలియా 445మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడన్నారు. బాలుర ఆశ్రమ పాఠశాల-2లో 83మందికి 19మంది ఉత్తీర్ణ సాధించగా గెమ్మెలి భానుప్రకాశ్ 428 మార్కులు సాధించాడు. బాలికల ఆశ్రమ పాఠశాలలో 83మందికి 19మంది ఉత్తీర్ణత సాధించగా వంతల నయోమి 399మారులు సాధించింది. వంగసార బాలికలు ఆశ్రమ పాఠశాలలో 60మందికి ఎనిమిది మంది ఉత్తీర్ణులు సాధించారు. కొరెయ దీవెన 388మార్కెలు సాధించింది. పెదబడరలో 25మందికి ముగ్గురు ఉత్తీర్ణులుకాగా, వంతల బాలు 311మార్కులు సాధించాడు. లంబసింగి బాలికలలో 36మందికి ముగ్గురు ఉత్తీర్ణులుకాగా గెమ్మెల్ 313 మార్కులు సాధించారు. బాలుర పాఠశాలలో 36మందికి నలుగురు ఉత్తీర్ణులుకాగా కె. సాయికుమార్ 404 మార్కులు సాధించాడు. తాజంగి కేజీబీవీలో 37మందికి నలుగురు ఉత్తీర్ణత సాధించగా కె. సనితరియం 301మార్కులు సాధించింది. లంబసిం గి ప్రభుత్వ పాఠశాలలో 26మందికి నలుగురు ఉత్తీర్ణులుకాగా పి. తేజ్శని 377 మార్కులు సాధించింది. జాజులపాలెం ఆశ్ర మ పాఠశాలలో 20మందికి ఇద్దరుఉత్తీర్ణులయ్యారు. సుర్ల విహానువర్ధన్ 356 సాధించాడు. లోతుగెడ్డలో 37మందికి 37మంది ఉత్తీర్ణులుకాగా.. పాంగి హరింద్ర 327మార్కులు సాధించాడు. చింతపల్లి జడ్పీస్కూల్‌లో 90మందికి 12మంది ఉత్తీర్ణత సాధించారు. ఉల్లి గ్రేసీ 528మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. సెయింట్ ఆన్స్ పాఠశాలలో 58మందికి 48మంది ఉత్తీర్ణులుకాగా జానకీరామరాజు 578మార్కులతో టాపర్‌గా నిలిచినట్టు ఎంఈవో తెలిపారు. చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని గ్రేసీ 528 మార్కులు సాధించారు. ఆమె తండ్రి ఉల్లి నూకరాజు రైతు, వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లి రాజేశ్వరి గృహిణి. ఐటీ పూర్తి చేసి మంచి ఇంజనీరు కావాలనేది నా లక్ష్యం.


గ్రేసీ 528 చింతపల్లి హైస్కూల్

జేఈఈ మెయిన్స్‌లో గిరిపుత్రుడు ప్రతిభ


జేఈఈ ర్యాంకర్ అఖిల్

అనంతగిరి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్‌లో మండలంలోని కొత్తూరు పంచాయతీ శివలింగపురానికి చెందిన శెట్టి అఖిల్ ప్రతిభ కనబరిచారు. మన్యం పార్వతీపురం సీతానగరం మండలం జోగంపేట ఏపీటీడబ్ల్యూఆర్ స్కూల్‌లో 2025 ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 1000/ 911 మార్కులు సాధించాడు.. అలాగే, 2025 జేఈఈ మె యిన్స్‌లోని ఆల్ ఇండియా ఎస్టీ ఓపెన్ కేటగిరిలో 900 ర్యాంకు, 94 శాతం సాధించి సత్తాచాటాడు. శనివారం గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి, తన స్వగృహంలోని అ ఖిల్‌ను సన్మానించారు.. పార్వతీపురం కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ సన్మానించారు. విద్యార్థిని తండ్రి శెట్టి వెంకటరావు రైతు, తల్లి శెట్టి ప్రభావతి అంగన్‌వాడీ హెల్పర్‌గా పనిచేస్తున్నారు. అఖిల్‌ను తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

గ్రామ సభ తీర్మానం లేకుండా లేటరైట్ తవ్వకాలకు అనుమతులా?

మండల సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు అంపురంగి బుజ్జిబాబు నిలదీత

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పెసా గ్రామ సభ తీర్మానం లేకుండగా చాపరాతిపాలెం, జడుమురు గ్రామాల్లో లేటరైట్ మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఎలా మంజూరు చేస్తారని గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు అంపురంగి బుజ్జిబాబు ప్రశ్నించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన మండల సర్వ సభ్యసమావేశం జరిగింది. తొలుత వివిధ ప్రభుత్వశాఖల అధికారులు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సభ్యులకు వివరించారు. రెవెన్యూశాఖ చర్చ సమయంలో గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు చాపరాతిపాలెం, జడుమురు గ్రామాల్లో లేటరైట్ అనుమతులపై ప్రశ్నించారు. పెసా కమిటీ ఉండాలేదా స్పష్టం చేయాలన్నారు. దీంతో తహసీల్దార్ టి. రామకృష్ణ సమాధానం ఇస్తూ ప్రభుత్వం తవ్వకాల అనుమతులు మంజూరు కు ప్రజాభిప్రాయ సేకరించాలని ఉత్తర్వులు జారీచేసిందన్నారు. త్వరలో పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఇందులో తవ్వకాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేస్తామని ఎంపీటీసీ సభ్యుడు స్పష్టం చేశారు. అలాగే చట్రాపల్లి, తోకరాయి గ్రామాల్లో వర్షాలకు గృహాలు కొట్టుకునిపోయాయని, బాధితులకు పునరావాసంలో భాగంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ అమలు చేయాలని బుజ్జిబాబు కోరారు. దీంతో తహసీల్దార్ గృహాల నిర్మాణాలకు అనువైన భూముల కోసం పరిశీలిస్తున్నామని, త్వరలో స్థలాలు కేటాయిస్తామన్నారు. పలు గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథకం అసంపూర్తిగా ఉండడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ పథకాల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయిస్తామన్నారు. పనులు పూర్తి చేయాని కాంట్రాక్టర్ల టెండర్ రద్దుచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వై. ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ టి. రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివనాగరత్నం, వైస్ఎంపీపీలు సప్పగెడ్డ ఆనంద్, దేముడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బోయిన కుమారి


ముంచంగిపుట్టులో మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు

తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యంపై ఆగ్రహం

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొన్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యవహిస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఆ గ్రహం వ్యక్తంచేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయలంలోని బుధవారం ఎంపీపీ సీతమ్మ అధ్యక్షత మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వేసవి కావడంతో జనాలుతాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జలజీవన్ మిషన్ పథకాల పనులు ఎక్కడికక్కడ నిలిచిపోవడంపై జేఈ రాజేశ్‌పై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. స్థానిక సీహెచ్‌సీలోని సక్రమంగా వైద్యసేవలు అందటం లేదని, సూపరింటెండెంట్ గీతాంజలిపై నిలదీశారు. అనంతరం జీవో 3ను కొనసాగించాలని సభ్యులు తీర్మానం చేశారు.. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోని వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీలేరు జాతరకు విశాఖ నుంచి ప్రత్యేక బస్సు

సీలేరు, ఏప్రిల్ 23 , (ఆంధ్రజ్యోతి) : సీలేరు మారెమ్మ ఉత్సవాలు సందర్భంగా గురువారం నుంచి విశాఖపట్నం నుంచి సీలేరుకు ప్రత్యేక బస్ సర్వీస్‌ను నడుపుతున్నట్లు విశాఖ డిపో పీటీడీ అధికారులు తెలిపారు. ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజులు పాటు స్పెషల్ సర్వీసుతిరగనున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు విశాఖలో ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి బయలు దేరి అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లి, జీకేవీధి మీదుగా సీలేరు రాత్రి ఏడున్నరకు చేరుకుంటుందన్నారు. అదే సర్వీస్ మరుసటి రోజు సీలేరులో తెల్లవారుజామున 5 గంటలను బలయదేరి మధ్యాహ్నం 12-30కు విశాఖపట్నం చేరుతుందని తెలిపారు. సీలేరు మారెమ్మ ఉత్సవాలకు వెళ్లే భక్తులు ఈసౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ స్పెషల్ సర్వీస్‌కు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించినట్టు వెల్లడించారు.

సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ


విగ్రహ ప్రతిష్ఠలో జనసేన నేత గంగులయ్య, డీడీ రజని

డుంబ్రిగుడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులకు ప్రభుత్వ పరంగా చేయూత నందిస్తోందని జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి గంగులయ్య అన్నారు. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని గంగులయ్య, గిరిజనసంక్షేమ శాఖ డీడీ రజనీ బుధవారం ప్రతిష్ఠించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై కోలుకుని ఇంటికి చేరుకున్న నేపథ్యంలో అభిమానులతో కలిసి ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించి మొక్కు తీర్చుకున్నట్టు చెప్పారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజక వర్గజనసేన ఇన్‌చార్జి చిరంజీవి, పార్టీ మండల అధ్యక్షుడు దనేశ్వరరావు, నాయకులు శ్రీనివాసరావు. నవీన్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీహెచ్ స్కూల్ మైదానంలో వ్యర్థాల తొలగింపు

'ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్'


మైదానంలో చెత్తను తొలగింపులో కార్యదర్శి శ్రీధర్

చింతపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాల-1 మైదానంలో వ్యర్థాలు, చెత్తను పంచాయతీ అధికారులు తొలగించారు. ఈ స్కూల్ మైదానం వ్యర్థాలు పేరుకుని స్థానికులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంగళవారం 'డంపింగ్ యార్డుగా సీపీహెచ్ స్కూల్ మైదానం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. ఈకథనానికి పాడేరు డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి పీఎస్ఎన్ కుమార్ స్పందించారు. స్కూల్ మైదానంలో చెత్తను తొలగించాలని ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌ని ఆదేశించారు. ఈమేరకు ఎంపీడీవో పర్యవేక్షణలో కార్యదర్శి పంచాయతీ సిబ్బందితో వ్యర్థాలు, చెత్తను తొలగించి మైదానాన్ని శుభ్రం చేయించారు.

30 తేదీలోగా ఈకేవైసీ తప్పనిసరి

అనంతగిరి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రేషన్ లబ్ధిదారులు ఈనెల 30లోగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వీ.మాణిక్యం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. మీ సచివాలయ వద్ద ఈకేవైసీ అందుబాటులో ఉంటుందని, తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు.. లేనిపక్షంలోని బియ్యం పంపిణీ కాదని తెలిపారు.

పాఠశాలకు ఐరన్ గేట్ వితరణ

చింతపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌడుపల్లి ఎంపీయూపీ పాఠశాలకు చింతపల్లి స్కూల్ కాంప్లెక్స్ పీజీహెచ్ఎం సాగిన రామరాజు పడాల్ ఐరన్ గేట్ విరాళంగా ఇచ్చారు. పాఠశాలలో గేట్‌లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు అ వస్థలు పడుతున్నారు. సెలవుల్లో పశువులు, ఆకతాయిలు పాఠశాలలోకి చొరబడి పరిసరాలు పాడుచేసే అవకాశమున్నది. దీంతో పీజీహెచ్ఎం వ్యక్తిగత నిధులతో సమకూర్చిన ఐరన్‌గేట్‌ని బుధవారం ఉపాధ్యాయులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుడుముల కాంతారావు పాల్గొన్నారు.


జీకేవీధిలో భారీ వర్షం


వృక్షాన్ని తొలగిస్తున్న గిరిజనులు, ఎస్ఐ

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో భారీ వర్షం కురిసింది. బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు గాలి, వాన కురిసింది. దీంతో మాలివీధి వద్ద భారీ వృక్షం రహదారికి అడ్డంగా పడిపోయింది. గంటపాటు రాకపోకలు స్తంభించిపోయాయి. స్థానిక ఎస్ఐ అప్పలసూరి వెంటనే స్పందించి స్థానికులతో వృక్షాన్ని తొలగించడంతో రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.

జి.మాడుగులలో 'పది'లో 14 శాతం ఉత్తీర్ణత

జి.మాడుగుల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 14గా నమోదైంది. 12 ఆశ్రమ పాఠశాలలు ఫలితాల వివరాలిలా ఉన్నాయి. బొయితిలి బాలురు పాఠశాల నుంచి 24 మందిలో 4గురు, కొత్తూరు ఆశ్రమ- 1లో 70 మందిలో 11 మంది, కొత్తూరు బాలురు-2 ఆ శ్రమలో 51 మందిలో 13 ఉత్తీర్ణత సాధించారు. కుల్లుపాడు ఆశ్రమలో 43 మందిలో ముగ్గురు, గెమ్మెలి ఆశ్రమలో 14 మం దిలో ఒకరు, కొక్కిరాపల్లి బాలికలు ఆశ్రమ నుంచి 57లో 12 మంది ఉత్తీర్ణత సాధించారు. నుర్మతి బాలికల ఆశ్రమ పాఠశాలలో 38లో ఇద్దరు, బంధవీధి బాలికల ఆశ్రమ నుంచి 66 లో ఒకరు,గాంధీనగర్ బాలికల ఆశ్రమంలో 70 మందిలో 11 మంది విద్యార్థులు ఉ త్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 37లో ఇద్దరు, ప్రభుత్వ హై స్కూల్‌లో 24లో ముగ్గురు, గురుకుల పాఠశాల నుంచి 24 మందిలో ముగ్గురు ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 12 పాఠశాలల నుంచి 568 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 82 మంది ఉత్తీర్ణత పొంది 14 శాతం నమోదైంది. వీరిలో గురుకుల పాఠశాలకు చెందిన ఆర్. ఉమమహేశ్వరరావుకు 503 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.


ఉమామహేశ్ 503 జీ మాడుగుల ఏపీటీడబ్ల్యూఆర్

పట్టుదలతో చదివారు.. 'పది'లో సత్తా చాటారు


మామిడిపాలెం హైస్కూల్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం


తుమ్మపాలలో కావ్యశ్రీకి స్వీట్ తినిపిస్తున్న గ్రామ నాయకులు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. జీవీఎంసీ పరిధిలో గల పట్టణ బాలికోన్నత పాఠశాల నుంచి 162 మంది పరీక్షకు హాజరు కాగా 150 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. కుండల లిఖిత 590 మార్కులు సాధించింది. గవరపాలెం బాలికోన్నత పాఠశాల నుంచి 55 మందికి 47 మంది, జీవీఎంసీ గాంధీనగరం ఉన్నత పాఠశాల నుంచి 112 మందికి 84 మంది, మెయిన్‌రోడ్డులోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల నుంచి 110 మందికి 84మంది, జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలలో 91 మందికి 65 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

తుమ్మపాల :అనకాపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హవా కొనసాగింది. తుమ్మపాల జడ్పీ ఉన్నత పాఠశాలలో 97 మంది పరీక్షలకు హాజరుకాగా 93 మంది ఉత్తీర్ణులైనట్టు హెచ్‌ఎం ఎస్.శంకరరావు తెలిపారు. ఇందులో తుమ్మపాలకు చెందిన ఝాన్సీ 583, పెంటకోట కావ్యశ్రీ 580 మార్కులు సాధించారన్నారు. మామిడిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 137 మందికి 130, పూలే గురుకుల పాఠశాలలో 65 మందికి శతశాతం పాసయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. తుమ్మపాలకు చెందిన సందిన సాయిచరణ్ 594 మార్కులు సాధించాడు. అనకాపల్లి పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్‌లో సాయిచరణ్ చదివాడు.

కశింకోట మండలంలో 85 శాతం..

కశింకోట : పదో తరగతిలో మండలంలో 85శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో మూర్తి తెలిపారు. మండల వ్యాప్తంగా పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ ఒకటి, ఏపీ మోడల్ స్కూల్ ఒకటి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఒకటి మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో బాలురు 308 మంది, బాలికలు 513 మంది పదో తరగతి పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో బాలురు 242 మంది, బాలికలు 451 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏఎస్‌పేట స్కూల్ విద్యార్థిని ఎంఎస్ శ్రీలక్ష్మి 590 మార్కులు, తాళ్లపాలెం గురుకుల పాఠశాల విద్యార్థిని కె.ఎల్. గాయిత్రి 585 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని ఎంఈవో తెలిపారు. అలాగే, నర్సింగబిల్లి జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఆర్.పావని 584 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్టు చెప్పారు.

పరవాడ మండలం 87.57 శాతం..



పరవాడ మండలం పెద ముషిడివాడ హైస్కూల్‌లో...

పరవాడ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పరవాడ మండలం నుంచి 756 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 662 మంది పాసై 87.57 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో ఎం. దివాకరరావు తెలిపారు. పెదముషిడివాడ హైస్కూల్‌కు చెందిన ఆర్సి వెంకటజయ (595), పల్లా అనుష్క (592) మార్కులు సాధించి మండలం నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాలల వారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి. పెద ముషిడివాడ హైస్కూల్ నుంచి 85 మంది పరీక్షలు రాయగా 83 మంది, లంకెలపాలెం హైస్కూల్ నుంచి 119 మందికి 110 మంది, పిన మడక హైస్కూల్ నుంచి ఏడుగురు పరీక్షలు రాయగా శతశాతం, లేమర్తి హైస్కూల్ నుంచి 40కి 39 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే, దేశపాత్రునిపాలెం హైస్కూల్ నుంచి 26 మందికి 18, పరవాడ బాలుర హైస్కూల్ నుంచి 97 మందికి 59 మంది, పరవాడ బాలిక హైస్కూల్ నుంచి 95 మందికి 84, ధర్మారాయుడుపేట హైస్కూల్ నుంచి 34 మందికి 28 మంది పాసయ్యారు. అదేవిధంగా వాడచీపురుపల్లి హైస్కూల్ నుంచి 86 మందికి 76 మంది, ముత్యాలమ్మపాలెం హైస్కూల్ నుంచి 23 మందికి 22 మంది, తానాం హైస్కూల్ నుంచి 33 మందికి 29 మంది, నాయుడుపాలెం హైస్కూల్ నుంచి 22 మందికి 19 మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా తానాం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల నుంచి 78 మంది పరీక్షలు రాయగా 77 మంది విద్యార్థినులు పాసయ్యారని ప్రిన్సిపాల్ ఎం. సుహాసిని తెలిపారు. వాసిరెడ్డి వెంకటలక్ష్మి 592 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచిందన్నారు.

లంకెలపాలెం : పెదముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్సి వెంకట జయ 595 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లాలో టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన పల్లా అనుష్క 592 మార్కులు పొందింది. పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీ పరిధి గండి వానిపాలేనికి చెందిన వెంకట జయది రైతు కుటుంబం. తండ్రి గంగరాజు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తల్లి మహేశ్వరి వ్యవసాయ పనుల్లో సాయం చేస్తుంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను మార్కులు సాధించానని వెంకటజయ తెలిపింది.

సబ్బవరం మండలంలో 85.8 శాతం..

సబ్బవరం : పదో తరగతి ఫలితాల్లో సబ్బవరం మండలంలో 85.8 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ముగ్గురు 580కి పైగా మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని ఎంఈవోలు లక్ష్మణరావు, రవీంద్రబాబు తెలిపారు. మలునాయుడుపాలెం జెడ్పీహైస్కూల్లో 59 మంది పరీక్షలు రాయగా 55, తవ్వవానిపాలెంలో 21కి 15 మంది, సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్లో 116కి 101 మంది, నంగినారపాడు జడ్పీహైస్కూల్లో 100కి 77 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే, ఆరిపాక హైస్కూల్లో 72కి 52 మంది, రావలమ్మపాలెం జడ్పీహెచ్ఎస్‌లో 64కి 62 మంది కేజీబీవీలో 37కి 36 మంది, గురుకులంలో 74కి 68 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ప్రైవేటు విద్యా సంస్థల్లో చక్కని ఫలితాలు


హిమశేఖర్ స్కూల్ విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ జనార్దన్

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో పదో తరగతి ఫలితాల్లో చక్కని ప్రతిభ కనబరిచారు. గవరపాలెం శంకర్ కాలనీ వద్ద ఉన్న డాక్టర్ హిమశేఖర్ స్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ కరస్పాండెంట్ కె.జనార్దన్ తెలిపారు. బి.రోహిత్ 578, వి. జయశ్రీ 577, ఎం.తన్మయశ్రీ 575, ఎ.పోశిక్ 575, ఎస్.ధనశ్రీ 574, ఎ.కుశ్వంత్ సాగర్ 574, ఎ.సుజిత్ 566, బి.సుదర్శన్ 565 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యాధరి స్కూల్‌లో...


కె.జ్యోతిక (589)


జి.యజ్ఞప్రియ (586)


జి.హాసిని (584)

విద్యాధరి పాఠశాలలో పది పరీక్షలకు 58 మంది విద్యార్థులు హాజరుకాగా శతశాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ నిర్వాహకులు తెలిపారు. కె.జ్యోతిక 589, జి. యజ్ఞప్రియ 586, జి.హాసిని 584, కె.హర్షిణి 580, కె.కుషల్ శ్రీనివాస్ 579 మార్కులు సాధించారన్నారు.


కె.హర్షిణి (580)


కుషల్ శ్రీనివాస్ (579)

విశ్వశాంతి పబ్లిక్ స్కూల్‌లో...

విశ్వశాంతి పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఘన విజయం సాధించారని పాఠశాల కరస్పాండెంట్ మళ్ల విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ మళ్ల హేమలత తెలిపారు. శరగడం రేవతి 574 మార్కులు, బి.మౌనిక లక్ష్మీశ్రీ 564, సూరిశెట్టి శృతి 549, పొలిమేర మోక్షిత 546, బి.లక్ష్మీ రిషిత 540, కె.అనిత 537 మార్కులు సాధించారన్నారు.


శరగడం రేవతి (574)


మౌనిక లక్ష్మీశ్రీ (564)

డీఏవీ స్కూల్‌లో...

డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 30 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రతినిధులు తెలిపారు. 32 మంది పరీక్షలకు హాజరు కాగా 30 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో ఉడతా హాన్సిక 577, దేవర హాసిని హర్ష 574 మార్కులు సాధించినట్టు చెప్పారు.

ఉగ్రవాద దాడిలో మృతులకు నివాళి


సబ్బవరం జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే తదితరుల నివాళి


నెహ్రూచౌక్ కూడలిలో కొవ్వొత్తులతో నిరసన చేస్తున్న నాయకులు

కొత్తూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ జనసేన నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అనకాపల్లిలోని నెహ్రూచౌక్ కూడలిలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు నాలుగు రోడ్ల కూడలి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా వచ్చి ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నినాదాలు చేశారు. దేశంలో అన్ని మతాలు, సంస్కృతులు సమానమన్నారు. అందరూ సోదరభావంతో జీవిస్తున్న తరుణంలో మతం అడిగి, సైనిక దుస్తుల్లో వచ్చి హతమార్చడం దారుణమని ఆ పార్టీ నాయకులు వాపోయారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ నాయకులు దూలం గోపి, చదరం నాగేశ్వరరావు, ఆళ్ల రామచంద్రరావు, మంగా ఈశ్వర్, భీశెట్టి సుధ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి టౌన్ : కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ వైసీపీ నాయకులు బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి నివాళులర్పించారు. తొలుత రింగురోడ్డులోని వైసీపీ కార్యాలయం నుంచి నెహ్రూచౌక్ వరకు ప్రదర్శనగా వెళ్లారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో మాజీ ఎమ్మెల్యే ఎ.అదీప్‌రాజ్, అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, గవర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, కె.ఎం. నాయుడు, గైపూరి రాజు, కోరుకొండ రాఘవ, దాడి నారాయణరావు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం : కశ్మీర్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారి మనస్సుకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సబ్బవరంలోని జనసేన కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ విహార యాత్రకు వెళ్లిన యాత్రికులపై ఉగ్ర దాడి అమానుషమని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు, ఇందలి వెంకటరమణ, కర్రి కనకరాజు, మిడతాడ మహాలక్ష్మినాయుడు, సాలాపు వెంకటేశ్వరరావు, శరగడం రాము, బైలపూడి రామారావు, కర్రి నర్సింగరావు, గొంప నర్సింగరావు, బంతికోళ్ల పద్మ, దుర్గినాయుడు తదితరులు పాల్గొన్నారు.

'జాగృతి' సభ్యులందరికీ బీమా

సబ్బవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : జాగృతి పొదుపు సంస్థ సభ్యులందరికీ బీమా సదుపాయం కల్పిస్తామని సంస్థ ఎండీ కందర్ప సుజాత తెలిపారు. ఇటీవల మృతి చెందిన పెదముషిడివాడ గ్రామానికి చెందిన జాగృతి సంస్థ సభ్యురాలు తేలు అచ్చియ్యమ్మ కుమార్తె కోసూరు లక్ష్మికి రూ.లక్ష బీమా చెక్కు అందజేసి మాట్లాడారు. సీఈవో కేఎల్ఎన్ మౌక్తిక, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న గండి బాబ్జీ

పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పన

▸▸ ప్రజాదర్బార్‌లో గండి బాబ్జీ హామీ

పరవాడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ఫార్మాసిటీ, సింహాద్రి ఎన్టీపీసీ, హిందూజా పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ హామీ ఇచ్చారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మాట్లాడారు. నిర్వాసిత యువకులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత పరిశ్రమల యాజమాన్యాల పైనే ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలపై వినతులు అందజేశారు. రెవెన్యూ, పోలీస్, ఉపాధి హామీ పథకం, పింఛన్లకు సంబంధించి విన్నవించారు. దీంతో ఆయన ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం 40 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, టీడీపీ మండల అధ్యక్షుడు వియ్యపు చిన్న, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, పార్టీ నాయకులు ఒమ్మి వెంకటరావు, కూండ్రపు శ్రీరామ్మూర్తి, బొండా తాతారావు, ఇందల కొండలరావు, గొర్లె కనకారావు, రాయవరపు దేముడు, గొర్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోడూరుకు పరిశ్రమలు తెస్తా : పీలా

తుమ్మపాల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కోడూరుకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. కొండుపాలెం పంచాయతీలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్టు చెప్పారు. గ్రామాల్లో టీడీపీ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయనున్నట్టు చెప్పారు. అనంతరం నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. కొండుపాలెం టీడీపీ గ్రామ అధ్యక్షుడిగా సాలాపు శివ అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శిగా గొంతిన రాములును ఎన్నుకున్నారు. అలాగే కోడూరు టీడీపీ గ్రామ అధ్యక్షునిగా రాకోటి చినఅప్పారావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పచ్చికూర రాము, టీడీపీ పట్టణ అధ్యక్షుడు నారాయణరావు, నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, కర్రి బాబి, శెట్టి వెంకటరమణ, దుల్లా జగన్నాథం, మదుపాడ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద


సమావేశంలో బాటజంగాలపాలెం టీడీపీ గ్రామ కమిటీ సభ్యులు

'గ్రామ గ్రామానా టీడీపీ బలోపేతం కావాలి'

సబ్బవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : బాటజంగాలపాలెం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మురకాడ వీరవెంకటఅప్పారావు ఎన్నికయ్యారు. పార్టీ పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు భరణికాన బాబూరావు, సర్పంచ్ పడాల వెంకటరమణ, కాపుశెట్టి నర్సింహం, రామకృష్ణరాజు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా వీవీ అప్పారావు, ఉపాధ్యక్షుడిగా వనం సన్యాసిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భరణికాన బాబూరావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన టీడీపీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.వెంకట్, పలువురు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

నేడు వెన్నెలపాలెంలో దుర్గమాంబ జాతర

పరవాడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వెన్నెలపాలెంలో దుర్గమాంబ జాతర గురువారం ఘనంగా జరగనుంది. ఇందుకు సంబంధించి ఉత్సవ కమిటీ ఆధ్వ ర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామంలో విద్యుద్దీపాలంకరణ చేపట్టారు.

'పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు'

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 30న జరిగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ చాంబర్‌లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై ప్రవేశ పరీక్ష సమన్వయ కమిటీతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 30న జరగనున్న పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం 9,022 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరి కోసం జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం తొమ్మిది గంటలకే చేరుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్‌ను, డిపార్టుమెంట్ అధికారిని నియమించాలని, నర్సీపట్నం, అనకాపల్లిలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ షాపులు, నెట్ సెంటర్లను మూసి వేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు, తాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాటు చేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష సమన్వయాధికారి ఐ.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం. శాంతిప్రభ, కలెక్టర్ కార్యాలయం సమన్వయ అధికారి ఎస్. వాసునాయుడు, కమిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరంలో జనసేన కార్యాలయం ప్రారంభం

సబ్బవరం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి చోడవరం రోడ్డులో బుధవారం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకే నూతనంగా కార్యాలయాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. కూటమి పార్టీల నేతల్లో మునస్పర్థలు ఉన్నట్టు ప్రచారం జరుగుతుందని, అటువంటి వాటిని ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనంతరం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.

ఉన్నత స్థానాలే లక్ష్యంగా...

పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల మనోగతం

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో పలువురు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలనే లక్ష్యంతో మంచి మార్కులు సాధించేందుకు ఎంతో కష్టపడి చదివామని 'ఆంధ్రజ్యోతి' వద్ద తమ మనోగతాన్ని వెల్లడించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను పాటించడం వల్లే తాము మంచి మార్కులను సాధించగలిగామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో చదువుతూ అనుకున్న లక్ష్యాలను చేరుతామన్నారు.

సివిల్స్ రాసి ఐఏఎస్ అవుతా..



పేరు: ఎడ్ల మోనీష **మార్కులు:** 597/600
ఊరు: ఆర్.వి.అగ్రహారం, కె.కోటపాడు మండలం
లక్ష్యం: సివిల్స్ రాసి ఐఏఎస్ కావడం
కుటుంబం: తండ్రి సత్యనారాయణ రైతు, తల్లి అనూరాధ ఉపాధ్యాయురాలు

ఐఐటీలో ఇంజనీరింగ్



పేరు: పోతల కేశవప్రియ
మార్కులు: 595/100
ఊరు: నర్సీపట్నం **లక్ష్యం:** ఐఐటీ
కుటుంబం: తండ్రి వి.వెంకటరమణ రైతు, తల్లి గృహిణి

ఇంజనీరింగ్ చదువుతా



పేరు: పల్లా అనుష్క
మార్కులు: 592/600
ఊరు: పెదముషిడివాడ, జడ్పీ హైస్కూల్
లక్ష్యం: ఇంటర్ తరువాత ఇంజనీరింగ్
కుటుంబం: తల్లి సరస్వతి (రోజువారీ కూలి)

ఐఐటీలో సీటు సాధించడమే...



పేరు: పొన్నగంటి జస్వంత్
మార్కులు: 590/600
ఊరు: కె.కోటపాడు
లక్ష్యం: ఐఐటీలో ఇంజనీరింగ్ సాధించడం
కుటుంబం: తండ్రి సూరిబాబు టైలర్, తల్లి వరలక్ష్మి గృహిణి

ఎన్‌డీఏలో చదవాలని..



పేరు: సుర్ల జాహ్నవి **మార్కులు:** 589/600
ఊరు: కొత్త తంగేడుగ్రామం, కోటవురట్ల మండలం
లక్ష్యం: నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చదవాలని..
కుటుంబం: తండ్రి అప్పలరాజు (ప్రభుత్వ ఉద్యోగి), తల్లి జయలక్ష్మి(గృహిణి)

ఇంటర్ తరువాత ఎంబీబీఎస్



పేరు : ఆర్.జ్యోత్న
మార్కులు: 587
ఊరు : రాంబిల్లి, తానాం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల
లక్ష్యం: ఇంటర్ తరువాత ఎంబీబీఎస్
కుటుంబం : తండ్రి రమణ(లారీ డ్రైవర్), తల్లి వెంకటలక్ష్మి(గృహిణి)

భవిష్యత్తులో సివిల్ సర్వెంట్



పేరు: వి.గ్రీష్మంత్ చరణ్
మార్కులు : 593/600 (ప్రతిభ విద్యాలయం)
ఊరు : సబ్బవరం
లక్ష్యం : ఇంటర్‌లో ఎంపీసీ, భవిష్యత్తులో సివిల్ సర్వెంట్
కుటుంబం : తల్లి పుష్ప మేరీకుమారి, గృహిణి, తండ్రి అప్పయ్య, ఆర్మీ ఉద్యోగి

ఐఐటీలో ఇంజనీరింగ్..



పేరు: డి.తేజస్విని
మార్కులు: 596/100
ఊరు: పెదబొడ్డేపల్లి **లక్ష్యం:** ఐఐటీ
కుటుంబం: తండ్రి గోవింద్ బోర్ వెల్స్ వ్యాపారం, తల్లి గృహిణి

సివిల్స్‌కు వెళతా..



పేరు: ఎం.కావ్య
మార్కులు: 593/600
ఊరు: నర్సీపట్నం
లక్ష్యం: సివిల్స్
కుటుంబం: తండ్రి నాగేశ్వరరావు అటవీ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగి, తల్లి దీప గృహిణి.

ఇంటర్ తరువాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్



పేరు: వాసిరెడ్డి వెంకటలక్ష్మి **మార్కులు :** 592/600
ఊరు : తానాం, ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల
లక్ష్యం: ఇంటర్ తరువాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
కుటుంబం: తండ్రి సన్యాసినాయుడు(ఆటో డ్రైవర్), తల్లి వెంకటలక్ష్మి(కూలి)

ఇంజనీరింగ్ చేస్తా..



పేరు: బొక్కాకుల కిశోర్ **మార్కులు :** 587/600
ఊరు: తురువోలు, చీడికాడ మండలం,
లక్ష్యం: ఇంజనీరింగ్
కుటుంబం: తండ్రి కోటి, రైతు. తల్లి వరలక్ష్మి గృహిణి
చదివిన పాఠశాల: ఏపీఆర్ఎస్, పెదబొడ్డేపల్లి

ఇంజనీర్ కావాలని..



పేరు: లాలం మధు
మార్కులు: 586/600
ఊరు: పాత తంగేడుగ్రామం, కోటవురట్ల మండలం
లక్ష్యం: ఇంజనీర్ కావాలని..
కుటుంబం: తండ్రి సీతారామయ్య(తాపీ మేస్త్రి), తల్లి సత్యవతి(గృహిణి)

ఇంటర్ తరువాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్



పేరు: కిలపర్తి రాధిక
మార్కులు : 585
ఊరు : పైడంపేట (కె.కోటపాడు), తానాం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల
లక్ష్యం: ఇంటర్ తరువాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
కుటుంబం: తండ్రి రమేశ్(డ్రైవర్), తల్లి అబద్దం(గృహిణి)

సివిల్స్ చేస్తా..



పేరు : సందిన సాయిచరణ్
మార్కులు : 594/600
ఊరు : తుమ్మపాల, శ్రీచైతన్య స్కూల్(అనకాపల్లి)
లక్ష్యం : సివిల్స్ చేయాలని..
కుటుంబం: తండ్రి సందిన చినబాబు(ప్రైవేటు ఉద్యోగి), తల్లి తులసి (గృహిణి)

ఇంటర్ తరువాత ఇంజనీరింగ్



పేరు: ఆర్ని వెంకట జయ **మార్కులు:** 595/600
ఊరు: గండివానిపాలెం, పెదముషిడివాడ జడ్పీ హైస్కూల్
లక్ష్యం: ఇంటర్ తరువాత ఇంజనీరింగ్
కుటుంబం: తండ్రి గంగరాజు (వ్యవసాయం), తల్లి మహేశ్వరి(గృహిణి)

ఖరగ్‌పూర్ ఐఐటీలో సీటే లక్ష్యం



పేరు: కె.జ్యోష్ణవిబాయి
మార్కులు: 593/600
ఊరు: నర్సీపట్నం
లక్ష్యం: ఐఐటీ ఖరగ్‌పూర్
కుటుంబం: తండ్రి దుర్గాసింగ్ ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారి, తల్లి దేవీబాయి గృహిణి

శాస్త్రవేత్తను అవుతా..



పేరు: ఆత్రేయపురపు రామగాయత్రి
మార్కులు: 590/600
ఊరు: చోడవరం టీచర్స్ కాలనీ
లక్ష్యం: శాస్త్రవేత్త
కుటుంబం: తండ్రి రమేశ్ మోటారు మెకానిక్, తల్లి లక్ష్మి అదిస్తాన్‌లో ఉద్యోగి

సివిల్స్ ద్వారా ఉన్నతోద్యోగం



పేరు: కాగిత రోషిణి (23ఎన్‌పీ12)
మార్కులు: 585
ఊరు: బెన్నబూపాలపట్నం, రోలుగుంట
లక్ష్యం: సివిల్స్ రాసి ఉన్నత ఉద్యోగం
కుటుంబం: తండ్రి రాజు ఉపాధిహామీ కూలీ, తల్లి లక్ష్మి గృహిణి
చదివిన పాఠశాల: అంబేడ్కర్ గురుకుల పాఠశాల, నర్సీపట్నం

ఎంబీబీఎస్ చేస్తా..



పేరు: కొయ్య విద్యాసాగర్
మార్కులు: 588
ఊరు: వేంపాడు
లక్ష్యం: డాక్టర్‌నవుతా
కుటుంబం: తండ్రి కె.శ్రీకాంత్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్), తల్లి సునీత (మహిళా పోలీస్)

ఇంటర్ తరువాత ఇంజనీరింగ్



పేరు: బోకం హర్షిత్
మార్కులు: 585/600
స్కూల్ : తవ్వవానిపాలెం, జడ్పీ హైస్కూల్
ఊరు: తవ్వవానిపాలెం
లక్ష్యం: ఇంటర్ ఎంపీసీ, ఇంజనీరింగ్
కుటుంబం: తండ్రి బోకం నాయుడు (ఆటో డ్రైవర్), తల్లి చంద్రకళ (వ్యవసాయ కూలి)

ఇంజనీరింగ్ చదువుతా..



పేరు : పల్లి మృదుల
మార్కులు : 592/600
ఊరు : కృష్ణాదేవిపేట, గొలుగొండ మండలం
లక్ష్యం : ఇంజనీరింగ్
కుటుంబం : తండ్రి సత్యనారాయణమూర్తి టీచర్, తల్లి వెంకటలక్ష్మి ప్రైవేట్ స్కూల్ టీచర్
చదివిన పాఠశాల : భాష్యం హైస్కూల్ ధర్మసాగరం, నర్సీపట్నం

చంద్రమౌళికి ముఖ్యమంత్రి నివాళి

- కుటుంబీకులకు పరామర్శ
- విమానాశ్రయం నుంచి నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబునాయుడు

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఉగ్రదాడిలో మృతిచెందిన నగరవాసి జేఎస్ చంద్రమౌళి పార్థివ దేహానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి విశాఖపట్నం చేరుకున్న ఆయన విమానాశ్రయం బయట గల శ్రద్ధాంజలి స్థల్‌లో చంద్రమౌళి భౌతిక కాయానికి అంజలి ఘటించారు. అనంతరం చంద్రమౌళి కుటుంబీకులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విమానాశ్రయం నుంచి నిర్వహించిన శాంతి ర్యాలీలో సీఎం పాల్గొన్నారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు అనిత, శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు గణబాబు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, సుందరపు విజయ్‌కుమార్, వంశీకృష్ణ, విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, టీడీపీ నేతలు గండి బాబ్జీ, పీలా గోవింద సత్యనారాయణ, పలువురు బీజేపీ నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. కాగాచంద్రమౌళికి నివాళులర్పించడానికి నగరానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమం ముగిసిన తరువాత రాత్రి 10.15 గంటలకు ప్రత్యేక విమానంలో విజయవాడ బయలుదేరి వెళ్లారు.



శాంతి ర్యాలీలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు ఎమ్మెల్యేలు, అధికారులు

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి

- నియమావళికి సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలి
- ఏపీయూడబ్ల్యూజే ఉత్తరాంధ్ర జిల్లాల కార్యవర్గ సమావేశం డిమాండ్

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): అర్హులైన జర్నలిస్టులందరికీ సకాలంలో అక్రిడిటేషన్లు ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే ఉత్తరాంధ్ర జిల్లా శాఖల ఉమ్మడి కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. బుధవారం అనకాపల్లి రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సదస్సుకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు అధ్యక్షత వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినా ఇంతవరకూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టు వ్యతిరేక విధానాలు అనుసరించి, తీవ్ర అసంతృప్తిని మూట కట్టుకున్నదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వింటున్నదని, సానుకూలంగా స్పందిస్తున్నదని అయితే అమలులో జాప్యం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న అక్రిడిటేషన్ల గడువు మే 31వ తేదీ నాటికి ముగుస్తున్నందున, ప్రభుత్వం వెంటనే నిబంధనలతో కూడిన జీవోను విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర పాత్రికేయులకు పరిసరాలలోని మైదాన ప్రాంతాల్లో స్థలాలు కేటాయించాలని సమావేశం కోరింది. వర్కింగ్ జర్నలిస్ట్ ప్రమాద బీమా పథకాన్ని, ఉమ్మడి రాష్ట్రంలో అమలులో ఉన్న జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ పథకాన్ని పునరుద్ధరించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఐజేయూ కార్యదర్శి సోమసుందర్, సామ్నా అధ్యక్షుడు నల్లి ధర్మారావు, ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పీఎస్ఎస్ బి.ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఐవీ సుబ్బారావు

క్రైం... crime news

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి- తాడి రైల్వేస్టేషన్ల మధ్య రైలు ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు బుధవారం జీఆర్‌పీ ఎస్ఐ కేటీఆర్ లక్ష్మి తెలిపారు. విశాఖ నుంచి విజయవాడ వెళ్లే మార్గంలోని కొప్పాక ఫ్లైఓవర్ కింద మృతదేహం ఉందన్నారు. మృతుని వయసు 45 ఏళ్లు ఉంటుందన్నారు. మృతదేహం గుర్తు పట్టలేని విధంగా ఉందని తెలిపారు. ఫుల్‌హ్యాండ్స్ గ్రీన్ చొక్కా, నీలం రంగు ఫుల్ ట్రాక్ ప్యాంట్, తెల్ల బనియన్ ధరించి ఉన్నాడన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 73820 58996 ఫోన్ నంబరును సంప్రతించాలని ఎస్ఐ కోరారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని గూడ్స్‌షెడ్ జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. గూడ్స్‌షెడ్ జంక్షన్ వద్ద ఐసర్ వ్యాన్ ఢీకొనడంతో బలమైన గాయాలయ్యాయన్నారు. చికిత్స నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించగా, వైద్య పరీక్షలు అనంతరం మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారని తెలిపారు.

బైక్ ఢీకొని ఒకరి మృతి

కె.కోటపాడు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొనడంతో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కె.సంతపాలెం గ్రామానికి చెందిన సర్వసిద్ధి అచ్చిబాబు (54) సోమవారం రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం బలంగా ఢీకొన్నది. తీవ్రంగా గాయపడిన ఇతడిని కె.కోటపాడులోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి తీవ్రంగా వుండడంతో విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. అచ్చిబాబుకు భార్య శ్రీరాములమ్మ, అవివాహితులైన ఇద్దరు కుమార్తెలు వున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బు కోసం తండ్రినే చంపించాడు

- చినకలవలాపల్లిలో వడ్డీ వ్యాపారి హత్య కేసులో ముగ్గురి అరెస్టు

రాంబిల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): డబ్బుల కోసం కన్న తండ్రినే హత్య చేయించాడో ప్రబుద్ధుడు. కిరాయి వ్యక్తులతో ఈ దారుణం చేయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. సంఘటన జరిగిన రెండు రోజుల్లోనే నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ నరసింగరావు బుధవారం ఇక్కడ వెల్లడించారు. మండలంలోని చినకలవలాపల్లికి చెందిన వడ్డీ వ్యాపారి జల్లి తాతారావు(65) ఈ నెల 20వ తేదీ రాత్రి ఇంటిమేడపై నిద్రించగా, గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నాలుగు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. తాతారావును హత్య చేయించింది ఆయన కుమారుడు అప్పలరెడ్డే అని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు. ఇతను అప్పులపాలు అవ్వడంతో రూ.4 లక్షలు ఇవ్వాలని తండ్రిని అడిగాడు. అతను ఇవ్వకపోవడంతో తీవ్ర నిరాశ చెందాడు. తండ్రి చనిపోతే ఆస్తి మొత్తం తనకే దక్కుతుందని దురాలోచన చేశాడు. తనకు పరిచయం ఉన్న సారిపల్లి స్వరూప్, నక్కా రాజశేఖర్‌లతో రూ.2 లక్షలకు కిరాయికి ఒప్పందం చేసుకుని తండ్రి హత్యకు పురమాయించాడు. దీంతో వారు ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి తాతారావు ఇంటికి వెళ్లి మేడ మీద నిద్రిస్తున్న అతడిని ఇనుప రాడ్లతో కొట్టి హత్య చేశారు. నిందితులను బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

నేటి నుంచి అప్పన్న చందనోత్సవ టికెట్ల విక్రయం

సింహాలం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సింహాచలం వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిజరూప దర్శనం టికెట్ల విక్రయాన్ని గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్టు దేవస్థానం ఈవో కొమ్ముల సుబ్బారావు ప్రకటించారు. రూ.300, రూ.1000 టికెట్లను గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకూ కొండపై దేవస్థానం పాత పీఆర్‌ఓ కార్యాలయంలో, యూనియన్ బ్యాంక్ సింహాచలం, అక్కయ్యపాలెం, కేజీహెచ్, మహారాణిపేట బ్రాంచీలు, ఎస్‌బీఐ సింహాచలం, బిర్లా జంక్షన్, సాలిగ్రామపురం శాఖల్లో పొందవచ్చునన్నారు. దేవస్థానం వెబ్‌సైట్‌లో కూడా ఈనెల 29వ తేదీ సాయంత్రం ఆరు గంటల వరకూ అందుబాటులో ఉంటాయన్నారు. ఈనెల 29, 30 తేదీల్లో దర్శనం టికెట్ల విక్రయాలు జరగవన్నారు.

టెన్త్‌లో 88.44 శాతం పాస్!

... 1వ పేజీ తరువాయి

హైస్కూల్ నుంచి 18 మంది, రేగుపాలెం హైస్కూల్ నుంచి 11 మంది, ఉప్పరాపల్లి హైస్కూల్ నుంచి 26 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు.

సత్తాచాటిన 'ఎలమంచిలి' బాలికలు



పూజితకు మిఠాయి తినిపిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

ఎలమంచిలి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎలమంచిలికి చెందిన ఇద్దరు బాలికలు అత్యుత్తమ మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. దీంతో ఎలమంచిలికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చింది. పట్టణంలోని శ్రీ చైతన్య స్కూలులో పదో తరగతి చదువుతున్న వై.అనీషా 599/600 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచింది. ఎలమంచిలి గాంధీనగర్‌లో నివాసం వుంటున్న అనీషా తండ్రి వై.విజయ్‌కుమార్ ప్రైవేటు ఉద్యోగి, తల్లి శ్రీలక్ష్మి రాంబిల్లి మండలం మూలజంపలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. అనీషా ఐదో తరగతి వరకు పాయకరావుపేటలో చదువుకుంది. అనంతరం ఆరు నుంచి పదో తరగత వరకు ఎలమంచిలి శ్రీ చైతన్య స్కూలులో చదివింది. ఇంటర్‌లో ఎంపీసీ గ్రూపులో చేరతానని, అనంతరం ఐఐటీ పూర్తిచేసి ఉన్నత ఉద్యోగంలో స్థిరపడాలన్నది లక్ష్యమని చెప్పింది. అనీషాను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, శ్రీ చైతన్య స్కూలు యాజమాన్యం అభినందించారు. కాగా ఎలమంచిలి మండలం పేటబయ్యవరం గ్రామానికి చెందిన ఎడ్ల పూజిత 598/600 మార్కులు సాధించింది. ఏటికొప్పాకలోని సాధన (ప్రైవేటు) ఉన్నత పాఠశాలలో చదివింది. తండ్రి ఎడ్ల నానాజీ ప్రైవేటు పరిశ్రమలో ఉద్యోగి. తల్లి అమ్ములు గృహిణి. నానాజీకి నలుగురు కుమార్తెలు. చిరుద్యోగి అయినప్పటికీ కుమార్తెలను బాగా చదివించాలని నిర్ణయించుకున్నారు. పెద్ద కుమార్తె ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని ట్రిపుల్ ఐటీలో చదువున్నది. పూజిత రెండో కుమార్తె. మిగిలిన ఇద్దరు పాఠశాల విద్యను అభ్యసిస్తున్నారు.

విశాఖలో ఈఎస్ఐ మెడికల్ కళాశాల

... 1వ పేజీ తరువాయి

భూమీ ఇవ్వలేదు. ఎట్టకేలకు బీజేపీ నాయకులే ఢిల్లీలో మాట్లాడి 2023 ఏప్రిల్ 10న పనులు ప్రారంభింపజేశారు. దీనికి పూర్తి నిధులు మంజూరుచేసి, నిర్మాణ బాధ్యతలను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ విభాగానికి అప్పగించారు. తొలి దశలో 350 పడకల ఆస్పత్రి, రెండో దశలో 50 పడకలతో సూపర్ స్పెషాల్టీ బ్లాక్ నిర్మించనున్నారు. 2025 అక్టోబరు నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదు. దీనిపై సరైన సమీక్షలు జరగకపోవడం వల్ల నత్తనడకన సాగుతున్నాయి.

భూమి ఎక్కడ ఇస్తారో...?

కేంద్రం మెడికల్ కళాశాల ప్రకటించినా రాష్ట్ర ప్రభుత్వమే భూమి కేటాయించాలి. షీలానగర్‌లోనే కొత్త ఆస్పత్రి పక్కన భూమి కేటాయిస్తే అనువుగా ఉంటుంది. దూరంగా ఎక్కడ కేటాయించినా ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఇబ్బడి ముబ్బడిగా ఎక్కడికక్కడే మెడికల్ కాలేజీలు వచ్చినందున, దీనిని కూడా సద్వినియోగం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాల్సి ఉంది. వేలాది ఎకరాలను పరిశ్రమలకు కేటాయిస్తున్న నేపథ్యంలో వాటిలో పనిచేసే కార్మికులకు మెడికల్ కళాశాల కూడా అంతే అవసరమనే విషయం గుర్తించాల్సి ఉంది.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	100.00
లైవ్ ధర	120.00
విత్ స్కిన్	210.00
స్కిన్ లెస్	220.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	425
విజయనగరం	429
శ్రీకాకుళం	429